నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 17-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 240 పేజీలు:6 వెల: రూ.1/-

హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము.. ఘన స్వాగతం పలికిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 16:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి సీఎం కేసీఆర్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బేగంపేట ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జీహెచ్ఎంసీ మేయర్ కూడా ఉన్నారు.

కాగా, ద్రౌపది ముర్ము విమానాశ్రయం నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకొని, రాత్రికి అక్కడే బస చేయనున్నట్టు తెలుస్తోంది. శనివారం ఉదయం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించే కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రీవ్యూయింగ్ ఆఫీసర్‌గా రాష్ట్రపతి ముర్ము హాజరవుతారు. పరేడ్ అనంతరం తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు.

రూ. 71 కోట్లతో రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో 'స్వచ్ఛ బడి' : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జూన్ 16:రూ. 71 కోట్లతో రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో స్వచ్ఛ బడిని ప్రవేశపెడుతున్నాం అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. స్వచ్ఛ బడి ద్వారా తడి, పొడి, హానికర చెత్త వేరుచేసే విధానం, కంపోస్టు ఎరువు తయారీ చేసే విధానంపై యువతకు అవగాహన కార్యక్రమాలు చేపడుతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా హైదరాబాద్ శిల్పాకళావేదికలో నిర్వహించిన పట్టణ ప్రగతి వేడుకలకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరై ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కేటీఆర్ తెలిపారు. టీఎస్ఐపాస్ తరహాలో టీఎస్ బీపాస్‌ను తీసుకొచ్చాం. స్వీయ ధ్రువీకరణతో భవన నిర్మాణానికి అవకాశం ఇచ్చాం. 9 ఏండ్లలోనే సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధి సాధించాం. దేశంలోనే ఇవాళ బెంగళూరును పక్కన పెట్టేసి.. ఐటీ రంగంలో హైదరాబాద్ ముందంజలో ఉంది. ఐటీ ఎగుమతులు పెరుగుతున్నాయి. ఏక కాలంలో పల్లె ప్రగతి, పట్టణాల ప్రగతి కార్యక్రమాలతో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి సాధించాయని కేటీఆర్ తెలిపారు.

జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డు కార్యాలయాలను ఒకేరోజు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ఇవి తప్పకుండా విజయవంతం అవుతాయి. గ్రేటర్ పరిధిలో పని చేసే ప్రతి ఉన్నతాధికారి చిత్తశుద్ధితో, పట్టుదలతో పని చేస్తున్నారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది అనే నానుడి నిజం చేయబోతున్నాం. ఇప్పటికే ఆ నానుడి అమలవుతోంది. రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలను కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. భారతదేశంలోని ప్రతి మున్సిపాలిటీ అధికారులు హైదరాబాద్‌కు తప్పకుండా వచ్చి మన వార్డు కార్యాలయాలను ప్రశంసిస్తారనే నమ్మకం ఉంది. పాఠశాలలను బలోపేతం చేసుకుంటున్నాం. మౌలిక వసతులు పెంచుకుంటున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

టీఎస్ బీపాస్ చట్టం గురించి విని తమిళనాడు సీఎం ఆశ్చర్యపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. దీన్ని తాము కూడా అమలు చేస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. 9 ఏండ్ల కాలంలో ఒక మున్సిపల్ మంత్రిగా, మా అధికారులు కానీ మేం ఎక్కడా కూడా దిక్కుమాలిన పనులు చేయలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. అవినీతి రహితంగా పాలన కొనసాగిస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో పరిశ్రమలకు, భవన నిర్మాణాలకు స్వీయ ధ్రువీకరణ ద్వారా అనుమతులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే అన్ని రంగాల్లో పురోగమనంలో ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఇక్కడితోనే సంతోషపడిపోవద్దు.. మనం సాధించాల్సింది ఇంకా ఉంది అని కేటీఆర్ పేర్కొన్నారు. రజనీకాంత్ హైదరాబాద్ అభివృద్ధిని మెచ్చుకున్నారు. ఆయన వందల దేశాలు తిరిగిన వ్యక్తి. ఆయన వచ్చి హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలకు వెళ్తే ఇది న్యూయార్క్‌లా అనిపించిందన్నారు. ఇది మా ఎస్ఆర్‌డీపీ అధికారులు, ఇంజినీర్ల గొప్పతనం. కరోనా కాలంలో అందరూ తమవనులు వదిలి వెళ్లిపోతే.. మా అధికారులు, ఇంజినీర్లు హైదరాబాద్ నగరంలో రాత్రింబవళ్లు పని చేసి రోడ్లను, ఫ్లై ఓవర్లను శరవేగంగా నిర్మించారు. వారికి అభినందనలు. కార్మికుల్లో ధైర్యం నింపి, వారిలో విశ్వాసం నింపి పని కల్పించారు మన అధికారులు అని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్ నగరంలో 22 వేల మంది శానిటేషన్ సిబ్బంది పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. కరోనా సమయంలో బయటకు వచ్చి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచారు. వారికి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాం. భారతదేశంలో అత్యధిక వేతనం అందుకున్న సఫాయి కార్మికులు మన దగ్గరే ఉన్నారు. సఫాయి కార్మికులకు ప్రజలు సహకారం అందించాలి అని కేటీఆర్ కోరారు.

పురపాలికల స్వచ్ఛతలో సఫాయిల పాత్ర కీలకం : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, జూన్ 16: సఫాయి కార్మికులు అందిస్తున్న సేవల వల్ల సూర్యాపేట పట్టణానికి అవార్డులు వస్తున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేటలో శుక్రవారం రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా పట్టణ ప్రగతి సంబురాలను నూతనంగా ప్రారంభించిన మహాప్రస్థానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో సఫాయి కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. వారి సేవలతోనే సూర్యాపేట పురపాలక సంఘం రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అవార్డులను అందుకుందని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డులు అందుకుంటున్న అధికారులను, ఉద్యోగులను, ప్రజాప్రతినిధులను అభినందించారు.

పట్టణాభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అభివృద్ధిని ప్రత్యక్షంగా, పరోక్షంగా, కోర్టుల ద్వారా అడ్డుకున్న శక్తులే ప్రభుత్వంపై అపనిందలు మోపుతున్నారని దుయ్యబట్టారు. సూర్యాపేట పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడానికి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. తొమ్మిది ఏళ్ళల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

కాలేశ్వరం నుంచి పెన్ పహాడ్ మండలం రావి చెరువు వరకు 380 కిలో మీటర్ల దూరం నుంచి పారుతున్న సాగు నీరుతో జిల్లా ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుండగా ప్రతిపక్షాలకు బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ రామంజుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకే వార్డు ఆఫీస్ వ్యవస్థ

హైదరాబాద్, జూన్ 16 : రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఈరోజు అమీర్‌పేటలోని 98వ వార్డు కార్యాలయంలో పట్టణ ప్రగతి కార్యక్రమం లో బాగంగా పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పారిశుధ్య కార్మికుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వార్డు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ.. పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం వార్డు ఆఫీస్ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా విద్యుత్, నీటి సరఫరా, ఎంటమాలజీ, కమ్యూనిటీ వార్డు ఆర్గనైజర్‌తో సహా పదకొండు పట్టణ సేవలను అధికారులు వార్డు కార్యాలయం నుంచి అందించనున్నారు. దీంతో ప్రజలు ప్రధాన కార్యాలయానికి, జోనల్ కార్యాలయాలకు వెళ్లకుండానే తమ ప్రాథమిక సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 142 పట్టణ స్థానిక సంస్థలతోపాటు జీహెచ్ఎంసీ, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో ఈరోజు పట్టణ ప్రగతిని జరుపుకుంటున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధిలో గత తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై ఈ రోజు చర్చిస్తారు. వేగవంతమైన పట్టణీకరణ కారణంగా పట్టణ ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల అవసరం ఎంతైన ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, పట్టణ పచ్చదనాన్ని పెంపొందించడం, సురక్షితమైన తాగునీటిని అందించడం వంటి వాటి ద్వారా ప్రధాన మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వికేంద్రీకృత పరిపాలన ఆవశ్యకతపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది, ఫలితంగా వార్డు కార్యాలయ వ్యవస్థను తీసుకోని దీని ద్వారా అన్ని ప్రాథమిక పట్టణ సేవలు వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఈ కార్యాలయం నుండి అందిస్తారు. వార్డులోని సీనియర్ సిటిజన్‌లు స్వచ్ఛందంగా వివిధ సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నందుకు వారిని అభినందించిన ప్రధాన కార్యదర్శి, వృద్ధులను చూసి యువత స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆమె కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. జోనల్ కమిషనర్ రవికిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

20వ తేదీన సికింద్రాబాద్‌లో జగన్నాథ రథయాత్ర

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఈ నెల 20వ తేదీన సికింద్రాబాద్‌లో జగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు శ్రీ జగన్నాథ స్వామి రామ్‌గోపాల్ ట్రస్ట్ ప్రకటించింది. జగన్నాథుడు, భలభద్రుడు, సుభద్రల విగ్రహాలను ఊరేగించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని జగన్నాథ ఆలయంలో 130 ఏండ్ల నుంచి ఈ రథయాత్రను నిర్వహిస్తున్నారు. 20వ తేదీన ఉదయం 6:15 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భక్తులకు దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు జగన్నాథ రథయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. జనరల్ బజార్ నుంచి ఎంజీ రోడ్డు మీదుగా, రాణిగంజ్‌లోని హిల్ స్ట్రీట్ వరకు కొనసాగనుంది. రాత్రి 10:30 గంటలకు ఈ రథయాత్ర రాణిగంజ్ చేరుకుంటుంది. తిరిగి ఉదయం 4 గంటలకు జగన్నాథ ఆలయానికి రథయాత్ర చేరుకుంటుంది. రథయాత్ర నేపథ్యంలో భక్తులు ఉదయమే స్వామి వారిని దర్శించుకోవాలని ఆలయ నిర్వాహకులు సూచించారు.

వార్డు కార్యాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్ 16: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వార్డు కార్యాలయాలను ప్రారంభించామని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వార్డు కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మోండా మార్కెట్ డివిజన్ రెజిమెంటల్ బజార్, ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కావాడిగూడ డివిజన్ తాళ్ల బస్తీ లో వార్డు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి ప్రారంభించారు. గోషామహల్ నియోజకవర్గ పరిధిలోని బేగంబజార్ లలో వార్డు ఆఫీను ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగర ప్రజలకు మరింత వేగంగా పౌర సేవలను అందించడంతో పాటు సమస్యలను వేగంగా పరిష్కరించాలనే ఆలోచనతోనే వార్డు ఆఫీసులను ఏర్పాటు చేశామని అన్నారు. వార్డు ఆఫీసు వ్యవస్థతో జీహెచ్ఎంసీ , ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్, ఎంట మాలజీ తదితర 11 విభాగాలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు.

వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అంతేకాకుండా ఆయా శాఖల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని చెప్పారు. వార్డు స్థాయిలో కార్పొరేటర్లు ఉన్నా అధికార యంత్రాంగం ప్రత్యేకంగా లేకపోవడం వల్ల ఈ వార్డు కార్యాలయ వ్యవస్థను తీసుకువచ్చామని తెలిపారు.

జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డు ఆఫీసులు

జీహెచ్ఎంసీ పరిధిలోని 150 డివిజన్ లలో 150 వార్డు ఆఫీసులను ప్రారంభించాలని నిర్ణయించామని మంత్రి వెల్లడించారు. మొదటగా 132 ఆఫీసులను తొలిదశలో ప్రారంభించుకుంటున్నామని వివరించారు.

మిగిలిన ఆఫీసులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. వార్డు కార్యాలయానికి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ స్థాయి అధికారి ఇన్‌చార్జిగాఉంటారని అన్నారు.

పౌరుల సమస్యల పరిష్కారానికి నిర్ణీతమైన గడువుతో కూడిన సిటిజన్ చార్టర్ కూడా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మొండా మార్కెట్, కవాడి గూడ, బేగంబజార్ కార్పొరేటర్ లు దీపికా, రచనాశ్రీ, శంకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆకుల రూప, మమతా సంతోష్ గుప్తా, పరమేశ్వరి సింగ్, జోనల్ కమిషనర్ లు శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, డీసీలు ముకుంద రెడ్డి, మోహన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల ఫీజులపై హైకోర్టు కీలక నిర్ణయం..

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: డిప్లొమా కోర్సుల ఫీజుల నియంత్రణపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిప్లొమా కోర్సులను ఏఎఫ్ఆర్‌సీ పరిధిలోకి తేవాలని గతేడాది సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనలు తీసుకొచ్చింది. సాంకేతిక విద్యా శాఖ ప్రతిపాదనలపై గతేడాది ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకో లేదు. కౌన్సెలింగ్ ప్రారంభమైనందున ఫీజులు పెంచాలని హైకోర్టులో ఐదు ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. ఫీజుల నియంత్రణపై వివరణ ఇవ్వాలని ఆదేశించినా విద్యాశాఖ కార్యదర్శి స్పందించకపోవడంతో హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ నేరుగా వచ్చి వివరణ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. వారంలోగా విద్యాశాఖ నిర్ణయం తీసుకుంటుందని హైకోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. విద్యాశాఖ కార్యదర్శి వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు.

అయితే విద్యాశాఖ కార్యదర్శి ఏ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపించడం లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. పాలిటెక్నిక్ కాలేజీలు కోరినట్లుగా ఫీజుల పెంపునకు అనుమతించక తప్పడం లేదని న్యాయస్థానం పేర్కొంది. ఫీజును రూ. 40వేలకు పెంచేందుకు ఐదు పాలిటెక్నిక్ కాలేజీలకు అనుమతిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏఎఫ్ఆర్‌సీ పరిధిలోకి తేవాలన్న ప్రతిపాదనలపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం తక్కువగా ఫీజు ఖరారు చేస్తే విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని కాలేజీలకు హైకోర్టు షరతు విధించింది. ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల ఫీజులపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 26కి వాయిదా వేసింది.

పల్లె వెలుగు ప్రయాణికులకూ రోజు వారీ టిక్కెట్ - టి-9 పోస్టర్‌ను ఆవిష్కరించిన సజ్జన్నార్

హైదరాబాద్, జూన్ 16:గ్రామీణ, పట్టణ ప్రయాణికులకు ఆర్థికభారం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. పల్లె వెలుగు బస్సులో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం 'టి-9 టికెట్' అందుబాటులోకి తెచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను ఇప్పటికే అందిస్తోన్న సంస్థ.. తొలిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల సౌకర్యార్థం టి-9 టికెట్ ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.

హైదరాబాద్ లోని బస్ భవన్ లో టి-9 టికెట్' పోస్టర్ ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ఆవిష్కరించారు. ఈ టికెట్ ఈ నెల 18(ఆదివారం) నుంచి పల్లె వెలుగు బస్సుల్లో కండక్టర్ల వద్ద అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. టి-9 టికెట్' పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్స్ కు వర్తిస్తుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుంది. ఈ టికెట్ ద్వారా 60 కిలోమీటర్ల పరిధిలో ఒక్కసారి రానూపోను ప్రయాణం చెయొచ్చు. 'టి-9 టికెట్' కు రూ. 100 ధరగా టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది.

టోల్ గేట్ చార్జీలపైన మినహాయింపు ఇచ్చింది. దీంతో ఈ టికెట్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 20 నుంచి రూ. 40 వరకు ఆదా అవుతందని సంస్థ ప్రకటించింది. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు వయసు ధృవీకరణ కోసం తమ ఆధార్ కార్డును కండక్టర్లకు చూపించి టి-9 టికెట్ పొందవచ్చు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఈ టికెట్లను కండక్టర్లు ఇస్తారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోనే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుంది. పల్లె వెలుగు బస్సుల్లో ప్రతి రోజు సగటున 15 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. అందులో మహిళలు, సీనియర్ సిటిజన్లు ఎక్కువగా ఉన్నారు. వారికి ఆర్థికభారం తగ్గించాలనే ఉద్దేశంతోనే పల్లెవెలుగు బస్సుల్లో 'టి-9 టికెట్'కు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం శ్రీకారం చుట్టింది. ఈ టికెట్ తో రూ. 100 చెల్లించి 60 కిలోమీటర్ల పరిధిలో రానూపోను ప్రయాణించవచ్చు. గ్రామీణ, పట్టణ ప్రయాణికులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సంస్థను ఆదరించాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, కోరారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే టి-24, టి-6, ఎఫ్-24 టికెట్లను అందుబాటులోకి తెచ్చామని, వాటికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వస్తోందని గుర్తు చేశారు. ఆ టికెట్లకు మంచి స్పందన వస్తుండటంతో తొలిసారిగా గ్రామీణ, పట్టణ ప్రయాణికుల కోసం 'టి-9 టికెట్'ను తీసుకువచ్చామని చెప్పారు. ఈ టికెట్ కు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు. టి-9 టికెట్' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ)లు, పీవీ ముని శేఖర్, పురుషోత్తం, కృష్ణ కాంత్, సీటీఎం జీవన్ ప్రసాద్, సీఎంఈ రఘునాథరావు, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హయాంలో పల్లెలు, పట్టణాల్లో గణనీయ అభివృద్ధి : మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జూన్ 16:ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ విజన్ కారణంగా పల్లెలు, మున్సిపల్ పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల్లోభాగంగా పట్టణ ప్రగతి ఉత్సవాలను శుక్రవారం తొర్రూరు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్ స్టాండ్ నుంచి పట్టణ మున్సిపాలిటీ ట్రాక్టర్‌ను మంత్రి నడిపారు.

మంత్రి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ సమున్నత అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నానని పేర్కొన్నారు. రూ. 120 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలోనే అత్యంత వేగంగా పట్టణం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్, మొక్కల పెంపకం, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువలు, కొత్త రోడ్లు, మోడల్ ఇంటిగ్రేటెడ్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్, యతిరాజారావు పార్క్, పిల్లల పార్క్ ను ఏర్పాటు చేశామని వివరించారు. మహిళలు చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేస్తున్నామని అన్నారు.

నేటి కందం- నేటికీ అందం

కలు త్రుప్పుడున కలుషపు మాన్పగ-
నడుగున పుట్టంగ నడుపు మాత్మీయుడు పలన్-
చిక్కులను దొలగ పోయుగ-
చుక్కలనిదగు 'బాలసత్వ చట్టము' వచ్చెన్!!

(17-6-1956 హిందూవారసత్వ చట్టం పార్లమెంటులో ఆమోదింపబడిన రోజు...)

-రాధశ్రీ

సెల్:9494481210

ఒక్క రోజే రైతుల ఖాతాల్లో రూ.3 వేల కోట్లు -మంత్రి గంగుల



హైదరాబాద్, జూన్ 16: సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వక్రతి వైపరీత్యాలకు ఎదురెళ్లి ధాన్యం సేకరణ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇవాళ ఒక్కరోజే రైతుల ఖాతాల్లోకి రూ. 3,000 కోట్లు విడుదల చేశామని, మిగతా మొత్తాన్ని సైతం 20వ తేదీకల్లా రైతులకు అందజేస్తామన్నారు మంత్రి గంగుల. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ యాసంగిలో గురువారం వరకూ 64.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11 లక్షల మంది రైతుల నుండి సేకరించామని మంత్రి తెలిపారు. ఈ ధాన్యం విలువ రూ. 13,264 కోట్లు అని పేర్కొన్నారు. అకాల వర్షాల వంటి విపత్కర పరిస్థితులను ముందుగా అంచనా వేసి పది రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కన్నా అధికంగా 7,034 కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతు చెంతకే వెళ్లి ధాన్యం సేకరణ చేశామని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా సేకరణ పూర్తై 6143 కేంద్రాలను మూసివేసినట్లు పేర్కొన్నారు. 18 జిల్లాల్లో సంపూర్ణంగా సేకరణ పూర్తయిందని మిగతా జిల్లాల్లోనూ ఆదివారం లోగా పూర్తి చేస్తామన్నారు. ఎక్కడైనా ఆలస్యంగా కోతలు చేసిన ప్రాంతాల రైతుల ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్లు చేసేందుకు వీలుగా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. గత సీజన్ కన్నా 15 లక్షల మెట్రిక్ టన్నులను అధికంగా సేకరించామని మంత్రి గంగుల తెలిపారు.

జీవుల ఉనికితో మట్టికి విడదీయరాని సంబంధం..!

(17 జూన్ 'ప్రపంచ నేలల ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం' సందర్భంగా)

ప్రపంచ మానవాళికి 95 శాతం ఆహారాన్ని మట్టి మాత్రమే అందిస్తున్నది. విశ్వ జనులు ఐక్యతతో చేయి చేయి కలిపితే మట్టి ఆరోగ్యం పరిరక్షించబడుతుందని, అద్భుత మహిమగల ధరిత్రి మట్టి మర్యాదను మంటగలిపితే మానవ మనుగడతో పాటు సకల ప్రాణుల ఉనికి ప్రమాదంలో పడుతుందని 'ఇషా ఫౌండేషన్' వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆవేదన వ్యక్తం చేయడం సముచితంగా, ఆలోచనాత్మకంగా, ఆహ్వానించదగినదిగా ఉంది. జగ్గీ వాసుదేవ్ స్థాపించిన 'ఇషా ఫౌండేషన్' నేతృత్వంలో మట్టి సహజత్వాన్ని కోల్పోతున్న వేళ 'సేవ్ సాయిల్ మూవ్‌మెంట్ (మట్టి ఆరోగ్య పరిరక్షణ ఉద్యమం)' మార్చి 2022లో ప్రారంభించి తానే స్వయంగా నాయకత్వం వహించడం చూసాం. నిర్జీవ పదార్థమైన మట్టి మాత్రమే మరో ప్రాణికి జీవం పోయగల మహత్తర శక్తిని కలిగి ఉందని ప్రచారం చేస్తూ, మన్ను మర్యాదను కాపాడేందుకు అందరూ ఉద్యమించాలని అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది. మట్టి సహజత్వాన్ని కాపాడుకుంటేనే మానవాళి ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకోవాలి. జీవుల ఉనికితో మట్టికి విడదీయరాని సంబంధం ఉందని, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 52 శాతం సారవంతమైన భూములు నిస్సారం అయ్యాయని, ఇలాగే మన్ను మర్యాదను మంటగలిపితే జీవకోటి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని గమనించాలి.

ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం-2023:

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశ తీర్మానం ప్రకారం 1995 నుంచి ప్రతి ఏట 17 జూన్ రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. లింగ సమానత్వ సాధన ద్వారా మహిళలకు భూమి హక్కులు కల్పిస్తూ ఎడారీకరణ, కరువుకాటకాలను అధిగమించాలని ఐరాస సూచిస్తున్నది.

మట్టి సత్తువ తగ్గడానికి కారణాలు:

విచ్చలవిడి పెస్టిసైడ్స్, రసాయనాలు, ఎరువులు వాడడంతో వ్యవసాయ భూములు ఎడారులుగా మారతాయని వివరిస్తున్నారు. మట్టి ఆరోగ్యం క్షీణిస్తే రాబోయే రోజుల్లో 8 బిలియన్ల ప్రపంచ ప్రజలకు పోషకాహారం అందడం అసాధ్యమని తెలుస్తున్నది. నేలలో కార్బన పదార్థాల పరిమాణం 12 - 15 శాతానికి పెంచగలిగిన ఎడల ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండానే మంచి వ్యవసాయ దిగుబడులు పొందవచ్చని తెలుసుకోవాలి. మన్ను సారం అంతరించే ప్రమాదపు అంచున మానవాళి ఉందని గమనించాలి. మట్టిలో కర్బన పదార్థాల శాతం కనీసం 3-6 వరకు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు కార్బన్ శాతం పెంచేలా ప్రభుత్వాలు రాయితీలు ప్రకటించాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అడవుల నరికివేత, జీవం పోయగల నేల 6-ఇంచుల పై పొర కొట్టుకు పోవడం లాంటి భయంకర పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులు, కార్బన్ ఉద్గారాలు, గాలి కాలుష్యం, నీటి ఎద్దడి లాంటి సమస్యకు ఇస్తున్న ప్రాధాన్యతతో పోల్చితే మట్టి పరిరక్షణకు ఇవ్వకపోవడం విచారకరం. పంట మార్పిడి, పంట సహజీవన (క్రాఫ్ సింబయాసిస్) అలవాట్లు మాయం కావడం, విచక్షణారహిత సాగు పద్ధతులతో నేల మన్ను నాణ్యత తగ్గుతోంది. మట్టి సత్తువను పీల్చితే ఆకలి కేకలు, కరువుకాటకాలు రాజ్యమేలుతాయి. మ్యాంగ్రూ ఫారెస్ట్ (మడ అడవులు) తగ్గితే సముద్ర చేపలు, మె?క్కలు అంతరించడం తప్పదని తెలుసుకోవాలి.

మట్టి సత్తువ పరిరక్షణ ఉద్యమం:

భారతదేశ మట్టిలో కర్బన పదార్థ పరిమాణం (సాయిల్ ఆర్గానిక్ కార్బన్, యస్ఓసి) ప్రమాదకర స్థాయికి పడిపోయిందని శాస్త్రజ్ఞులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 70 ఏళ్లలో భారత దేశ మట్టిలో కర్బన పదార్థ పరిమాణం 1 శాతం నుంచి 0.3 శాతానికి పడిపోవడంతో నేల నీటి నిల్వ సామర్థ్యం, మట్టి నిర్మాణం, సారం ప్రభావితం కావడం జరుగుతోంది. మట్టిలో కర్బన పరిమాణం క్షీణిస్తే పంట దిగుబడి తగ్గడం, మట్టి ఆరోగ్యానికి కారణమైన సూక్ష్మజీవులు చనిపోవడంతో నేలలు ఎడారులను తలపిస్తాయి. యస్ఓసి పరిమాణాన్ని పెంచే కంపోస్ట్, పచ్చి రొట్ట, బయోఫెర్టిలైజర్స్ లాంటి సహజ ఎరువులను వాడకుండా విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పెస్టిసైడ్స్ వాడడంతో మన్ను సత్తువ తగ్గుతోంది. కార్బన పరిమాణం మట్టిలో పెరిగితే పంటలకు నీటి అవసరం 30-40 శాతం తగ్గుతుందనే శుభ వాస్తవాన్ని మరువరాదు. 'మట్టి పరిరక్షణ ఉద్యమం'లో మనందరం పాల్గొని మన భరతమాత పాదాల కింది వ్యవసాయ మట్టిలో కనీస కర్బన పరిమాణం 3-4 శాతానికి పెంచడానికి తీవ్ర ప్రయత్నాలు చేయాలి.

మట్టి సత్తువ విధ్వంసమే జీవకోటి మనుగడకు శాపం:

మట్టి ఆరోగ్య విధ్వంసం ఇలాగే కొనసాగితే వాతావరణ మార్పులు, కరువుకాటకాలు, జీవవైవిధ్య విధ్వంసం, సాగు దిగుబడులు పడిపోవడం లాంటి తీవ్ర పరిణామాల్ని మానవాళి ఎదుర్కోవలసి ఉంటుంది. పారిశ్రామిక విప్లవం సాగు పద్ధతులు, మాంసం వాడకం పెరగడం, పశుగ్రాస అతి వాడకం పెరగడం లాంటి కారణాలు కూడా మట్టి నాణ్యత పడిపోవడానికి కారణం అవుతున్నాయి. మట్టి మర్యాదను మంటగలిపితే ప్రజారోగ్యం, విపత్తులు, కరువులు, ఆహార కొరత, ఆకలి చావులు లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని తెలుసు కోవాలి. ఇలాంటి అతి గంభీరమైన సమస్యను గుర్తించి సద్గురువు జగ్గీ వాసుదేవ్ బృందం చేపట్టిన మట్టి ఆరోగ్య పరిరక్షణ ఉద్యమానికి మానవాళి చేయూతను ఇవ్వాలి. భవిష్యత్తు తరాలతో పాటు సకల జీవజాతుల ఆరోగ్యం కాపాడటానికి మానవ హారం పడదాం, మట్టి మర్యాదను కాపాడుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అమెరికా నుంచి అధునాతన డ్రోన్ల కొనుగోలు!..

మోదీ యూఎస్ పర్యటనకు ముందు కీలక పరిణామం..

న్యూఢిల్లీ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు ముందు కీలక ఒప్పందం జరిగింది. అమెరికా తయారీ అత్యాధునిక ఆర్మ్‌డ్ ఎంక్యూ-9బీ సీగార్డియన్ డ్రోన్స్ కొనుగోలుకు భారత రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. జనరల్ ఆటోమిక్స్ తయారు చేసిన దాదాపు 3 బిలియన్ డాలర్ల విలువైన 31 డ్రోన్ల కొనుగోలు చేయనున్నట్టు ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. కాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చేవారమే అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. యూఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్‌తో భేటీ కానున్నారు. కీలకమైన ఈ పర్యటనకు ముందుగానే ఈ డీల్‌కు ప్రాథమిక అనుమతి లభించడం గమనార్హం. కాగా చైనా ఆధిపత్యం పెరిగిపోతున్న వేళ భారత్‌తో రక్షణ బంధాన్ని బలోపేతం చేసుకోవాలని అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. మిలిటరీ టెక్నాలజీలో భాగస్వామి కావాలని భావిస్తోంది. కాగా ఈ డ్రోన్ల కొనుగోలుకు సంబంధించి రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం దశ కాగా.. తదుపరి ప్రధాని మోదీ కేబినెట్ క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక 30 డ్రోన్ల విక్రయానికి అమెరికా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. రెండున్నరేళ్లక్రితమే ఈ మేరకు అనుమతిచ్చింది. అయితే రక్షణమంత్రిత్వశాఖ క్లియర్ చేయాల్సి ఉంది. అయితే ప్రధాని మోదీ పర్యటన జూన్ 21న మొదలుకానున్న నేపథ్యంలో ఈ ఒప్పందంలో పురోగతిపై అమెరికా ప్రభుత్వం దృష్టిసారిస్తోంది

పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో దారుణం..

-రైల్లో సీటు కోసం గొడవపడిన వారికి నచ్చజెప్పినందుకు.. రైల్లో నుంచి తోసేశారు.

అనంతపురం జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైల్లో దారుణం చోటు చేసుకుంది. ప్రయాణికున్ని ఇద్దరు దుండగులు రైల్లో నుంచి తోసేశారు. ప్రయాణికుడు రమేష్ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రమేష్‌ను ఆసుపత్రికి తరలించారు. గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన చోటు చేసుకుంది. రైల్లో సీటు కోసం గొడవపడిన వారికి నచ్చచెప్పినందుకు రైల్లో నుంచి ఇద్దరు వ్యక్తులు ప్రయాణికుడిని తోసేశారు. ప్రమాదంలో రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడు అన్నమయ్య జిల్లా పీటీఎం మండలం కుమ్మవారి పల్లెకు చెందిన రమేష్ కుమార్ గా గుర్తింపు. బాధితుడే 108కు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

మౌలిక సదుపాయాలను మించిన ప్రయోజనాలను దేశానికి అందించడానికి ప్రాంతీయాభివృద్ధి విధానంతో పీఎం గతి శక్తి

న్యూఢిల్లీ, జూన్ 16:దేశంలో మౌలిక సదుపాయాల రంగాన్ని మించిన ప్రయోజనాలు కల్పించడానికి ప్రాంతీయాభివృద్ధి విధానంతో పీఎం గతి శక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కేంద్ర వాణిజ్యం డ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ సూచించారు. నిన్న సాయంత్రం న్యూదిల్లీలో డీపీఐఐటీ, 8 మంత్రిత్వ శాఖలతో పీఎం గతి శక్తి పురోగతిపై జరిగిన సమీక్ష కార్యక్రమానికి శ్రీ గోయల్ అధ్యక్షత వహించారు. భారతదేశ మౌలిక సదుపాయాలు, ఆర్థిక వృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు పీఎం గతి శక్తి పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలని మంత్రిత్వ శాఖలకు గోయల్ సూచించారు.

పీఎం గతి శక్తి సమగ్ర విధానాలు, నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఎంపీ) సమాచారంతో సహకార సంస్థలు, అంకుర సంస్థలు వ్యవసాయ భూముల్లో ఉమ్మడి మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ రంగానికి మద్దతు ఇవ్వవచ్చని శ్రీ గోయల్ చెప్పారు. నీతి ఆయోగ్ ఆకాంక్షిత జిల్లాలతోనూ కలిసి పని చేయడానికి పీఎం గతి శక్తి ప్రాంతీయాభివృద్ధి విధానాన్ని ఉపయోగించవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

పరిశ్రమలు డ అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) సీనియర్ అధికారులతో పాటు, రహదారి రవాణా డ జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ, రైల్వే శాఖ, నౌకాశ్రయాలు, నౌక రవాణా డ జల మార్గాల శాఖ, పౌర విమానయాన శాఖ, విద్యుత్ శాఖ, పెట్రోలియం డ సహజ వాయువు శాఖ, టెలీ కమ్యూనికేషన్ విభాగం (డాట్), నూతన డ పునరుత్పాదక ఇంధన శాఖ, భాస్కరాచార్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్పేస్ అప్లికేషన్స్ అండ్ జియో ఇన్ఫర్మేటిక్స్, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

డీపీఐఐటీ ప్రత్యేక కార్యదర్శి సుమితా దావ్రా ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్ఎంపీ సమాచారం నాణ్యతను మెరుగువరచడం, ప్రామాణీకరించడం, మెరుగైన ప్రణాళిక కోసం నాణ్యత మెరుగదల ప్రణాళిక (క్యూఐపీ) వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి అంశాల్లో పీఎం గతి శక్తి పురోగతిని సమావేశానికి సమర్పించారు. దేశంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచే సామాజిక రంగ ప్రణాళిక కోసం ఎన్ఎంపీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి, ఇప్పటికే సభ్యులుగా ఉన్న 14 సామాజిక రంగ విభాగాలు, మంత్రిత్వ శాఖలతో పాటు, మరో 5 కొత్త మంత్రిత్వ శాఖలను పీఎం గతి శక్తిలో చేర్చాలని ప్రతిపాదించారు. దేశీయ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, ఎగ్జిమ్ లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తూ డీపీఐఐటీ పని చేస్తోంది. సంబంధిత శాఖలు, మంత్రిత్వ శాఖలతో ఒక ఎగ్జిమ్ లాజిస్టిక్స్ బృందం కూడా ఏర్పాటైంది. ప్రపంచ బ్యాంక్ నివేదికలోని లాజిస్టిక్స్ పనితీరు సూచికలో (ఎల్‌పీఐ) పేర్కొన్న అర్హతలతో దేశం పని తీరును మెరుగుపరచడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను త్వరలో రూపొందించి, అమలు చేస్తారు. జీఎస్‌టీఎన్ సమాచారంతో యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫామ్‌ను (యులిప్) ఏకీకృతం చేయడం ద్వారా, సరకు రవాణాలో ఎండ్-టు-ఎండ్ మల్టీ-మోడల్ ట్రాకింగ్ తీసుకురావడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. విస్తృత అవగాహన డ అమలు కోసం, కేంద్ర శిక్షణ సంస్థల్లో పీఎం గతి శక్తిపై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం మాడ్యూల్స్ ద్వారా రాష్ట్ర స్థాయిలో అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేశారు.

దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే రంగంగా మౌలిక సదుపాయాలను పరిగణిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి 'సంపూర్ణ ప్రభుత్వ మద్దతు' విధానం అవసరమని గుర్తించి, పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌ను 2021 అక్టోబర్‌లో ప్రారంభించారు.

మూడున్నర కేజీల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్

అమరావతి, జూన్ 16: నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణ పట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. డి.ఎస్.పి వీరాంజనేయరెడ్డి గంజా యి స్వాధీనం వివరాలను మీడి యాకి తెలియజేశారు. చెడు అలవా ట్లకు బానిసై ఇళ్లల్లో ,దేవాలయాల్లో దొంగతనాలు చేస్తూ గంజాయి ఇతర ప్రాంతం నుండి తీసుకొచ్చి.. పోర్టు పరిసర ప్రాంతాల్లో అమ్ముతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అరవ వినోద్, బుజ్జూ శ్రీలేష్, గుంద్రాతి సిద్దు ముద్దా యిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు. వారి వద్ద నుండి మూడున్నర కేజీల గంజా యి, అదే విధంగా 70,000 రూపా యల నగదు, రెండు సబర్ల బంగారం, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పి వెల్లడించారు. ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై చదువు కోవడం మానేశారని డిఎస్పీ పేర్కొ న్నారు. నెల్లూరు జిల్లా లోని సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల పరిధిలో పలు మండలాల్లో దొంగతనాలు చేసినట్లు తెలిపారు. సానిక సీఐ వేమారెడ్డి, ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఈ కేసును దర్యాప్తు చేసి దొంగల్ని పట్టుకున్నారని మరో ఇద్దరు దొంగలు సురేష్ ,కిషోర్ పరారీలో ఉన్నారని ..త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా దొంగలను పట్టుకోవడంలో సహకరించిన సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

భారత సైన్య కమ్యూనికేషన్ల వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ. 500 కోట్ల ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 16:స్వదేశీ రక్షణ పరికరాల తయారీకి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తూ, ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను సాకారం చేసుకునేందుకు ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ, రక్షణ మంత్రిత్వ శాఖ 15 జూన్ 2023న న్యూఢిల్లీలో ఐనిఒఎంఎం టెలి లిమిటెడ్ హైదరాబాద్‌తో 57.5 టన్నుల 1,035 రేడియో రిలే కమ్యూనికేషన్ పరికరాల వాహనాలను కొనుగోలు చేసేందుకు ఒప్పందం పై సంతకాలు చేసింది.

బై (ఇండియన్) వర్గం కింద ఈ కాంట్రాక్టు విలువ దాదాపు రూ. 500 కోట్లు. ఈ వాహనాలు బట్వాడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 నుంచి ప్రారంభం కానుంది.

భారతీయ సైన్య దీర్ఘకాల ఆవశ్యకత అయిన మొబైల్ కమ్యూనికేషన్ డిటాచ్‌మెంట్ల (సురక్షితంగా సమాచార మార్పిడికి) సమస్యను రేడియో రిలే కంటైనర్లు తీర్చనున్నాయి.

ఈ వాహనాలు పూర్తి సురక్షితమైన, విశ్వసనీయమైన రీతిలో సమాచార మార్పడికి పూర్తి రక్షిత వాతావరణాన్ని కల్పించేందుకు ఈ కంటైనర్లు ఉపయోగపడతాయి.

ఈ కంటైనర్లను అధీకృత ప్రత్యేక వాహనాల పై ఎక్కించి, కార్యాచరణ అవసరాలకు తగినట్టుగా తరలిస్తారు.

దేశీయ ఉత్పత్తిదారుల నుంచి సేకరించిన పరికరాలు, ఉపవ్యవస్థలతో ఈ కంటైనర్లను కంపెనీ ఉత్పత్తి చేస్తుంది.

ఇది రక్షణ పరికరాల స్వదేశీ తయారీకి మరింత ప్రోత్సా హాన్ని ఇవ్వడమే కాక ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను సాకారం చేయడంలో ప్రైవేటు రంగం చురుకుగా పాల్గొనడానికి ప్రేరణను ఇస్తుంది.

ఇటువంటి అత్యాధునిక పరికరాల అభివృద్ధి స్నేహపూర్వక దేశాలకు ఎగుమతులను పెంచడంలో కూడా తోడ్పడుతుంది.

ఇప్పట్లో ఈటల పదవిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందా?

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఈటల రాజేందర్‌కు కీలక పదవి వస్తోంది.. త్వరలోనే ఆయనకు ప్రమోషన్.. ఇక తెలంగాణలో ఆయనకు తిరుగుండదు.. సీఎం కేసీఆర్‌పై ఊహించని అస్త్రాన్నే బీజేపీ ప్రయోగించబోతోంది.. ఇవీ గత వారం, పదిరోజులుగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ వినిపిస్తున్న మాటలు. అంతేకాదు.. అంతా అయిపోయిందని అధికారిక ప్రకటన ఒక్కటే మిగులుందని కూడా పెద్దఎత్తున వార్తలొచ్చాయ్..! ఈ వార్తలపై కేంద్రం నుంచి ఎలా రియాక్షన్ రాకపోవడం, పైగా ఖమ్మం సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నెలకొన్ని తాజా పరిణామాలపై ఫుల్ క్లారిటీ వస్తుందని అందరూ భావించారు.. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల సభ రద్దయ్యింది. దీంతో నాటి నుంచి నేటి వరకూ ఈటలపై వచ్చిన రూమర్స్‌కు ఇంకా ఫుల్ స్టాప్ పడలేదు.. పైగా అగ్రనేతలు కూడా దీనిపై మౌనం పాటిస్తుండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది .ఈటల పదవి, ప్రమోషన్‌పై మీడియా, సోషల్ మీడియా కోడై కూసింది కానీ ఇంతవరకూ క్లారిటీ రాలేదు. అయితే.. సరిగ్గా ఇదే సమయంలో ఈటల రాజేందర్ మీడియా ముందు కొచ్చారు. ఇన్నిరోజు లుగా నెలకొన్న ఈ పరిస్థితులకు ఫుల్ స్టాప్ పడుతుందని రాష్ట్ర నేతలు, అభిమానులు, కార్యకర్తలు భావించారు. అయితే.. కేసీఆర్ సర్కార్ విమర్శలు గుప్పించడం, ఇంకా కొన్ని విషయాల పై మాట్లాడారే కానీ తెలంగాణ బీజేపీలో నెలకొన్న పరిస్థితులపై కానీ.. ప్రమోషన్ గురించి కానీ కనీసం స్పందించడానికి కూడా సాహసించ లేదు. కనీసం అంతా అధిష్టానం చేతిలో ఉందని కానీ.. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని కూడా రాజేందర్ చెప్పలేదు. దీంతో ఇటు రాష్ట్రంలో.. అటు కేంద్ర్రంలో ఏం జరుగుతోందో తెలియని పరిస్థితి. రాష్ట్రంలో రైతులకు సంకెళ్లు వేయడాన్ని ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. 'కిసాన్ సర్కార్ అంటూ ..రైతులకు సంకెళ్లు వేస్తారా?. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా..? రైతులకు సంకెళ్లు వేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. పేదల భూములు గుంజుకొని పెద్ద మనుషులకు ఇస్తున్నారు. కోట్లు విలువైన భూములు గుంజుకుని లక్షలు ఇచ్చే అధికారం ఎవరిచ్చారు..?. బెదిరింపులకు, కేసులకు భయపడితే న్యాయాన్ని రక్షించుకోలేం. రైతులకు బీజేపీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది' అని ఈటల తెలిపారు. మొత్తానికి చూస్తే.. అమిత్ షా సభతో రాష్ట్ర బీజేపీలో నెలకొన్న గందరగోళా నికి ఫుల్‌స్టాప్ పడుతుందని భావించినా అదేమీ జరగలేదు. పైగా గురువారం నాడు తరుణ్‌చుగ్ స్పందించి అధ్యక్ష పదవి మార్పు ఉండదని చెప్పారే కానీ ఈటల పదవి గురించి ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో ఇప్పట్లో ఈటల పదవిపై క్లారిటీ వచ్చే ఛాన్సే కనిపించట్లేదు. రాజేందర్‌కు పదవి ఇస్తారన్న వార్తల్లో నిజానిజాలెంతో తెలియాలంటే.. ఇస్తున్నామని కానీ లేకుంటే అస్సలు అలాంటిదేమీ లేదనిగానీ హైకమాండ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడాల్సిందే.

గొల్ల కురుమల హక్కులకై పోరాటం

-బత్తుల మల్లేష్ యాదవ్

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వచ్చే ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో లో 20 % ఉన్న గొల్ల కురుమలకు ఎమ్మెల్యే సిట్లు కేటాయించాలని బత్తుల మల్లేష్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు యాదవ హక్కుల పోరాట సమితి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ కలసి చర్చించినట్లు తెలిపారు.గొల్ల కురుమల హక్కుల కోసమై పోరాటం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు గొల్ల కురుమ ల ఓట్ల తో రాజకీయం చేస్తూ గొల్ల కురుమలను రాజకీయంగా అణచివేయాలని కుట్ర పనుతున్నాయని ఆరోపించారు. గొల్ల కురుమలను విస్మరించిన యెడల రాజకీయ పార్టీల అంతు చూస్తామని బత్తుల మల్లేష్ యాదవ్ హెచ్చరించారు. ఈ సమావేశం లోబత్తుల మల్లేష్ యాదవ్,రాందేవ్ యాదవ్ పాల్గొన్నారు

లొంగిపోయిన మావోయిస్టు.. జ్యోతికి రూ.5లక్షల ఆర్థికసహాయం

కరీంనగర్, జూన్ 16: మావోయిస్టు డిసియంగా పనిచేసి ఇటీవల లొంగిపోయిన రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం శివంగులపల్లికి చెందిన నేరేళ్ళ జ్యోతి అలియాస్ జ్యోతక్క (35)కి కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు 5లక్షల రూపాయల ఆర్థికసహాయం చెక్కును తన కార్యాలయంలో అందజేశారు.మావోయిస్టు నేరేళ్ళ జ్యోతి గతనెల 12న పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. ప్రభుత్వ అందజేసిన ఆర్థికసహాయాన్ని శాశ్వత అవసరాలకోసం వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

రూ. లక్ష ఆర్థిక సహాయం పథకం దరఖాస్తుల గడువును మరో నెల రోజులు పెంచాలి

-బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్

జగిత్యాల జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) బి.సి కులవృత్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. లక్ష ఆర్థిక సహాయం పథకం దరఖాస్తుల గడువును మరో నెల రోజులు పొడిగించాలని జగిత్యాల జిల్లా బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడిక్క జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన ధృవీకరణ పత్రాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున దరఖాస్తుల గడువును పెంచాలని డిమాండ్ చేశారు. మొదట్లో అప్లికేషన్ల స్వీకరణ సజావుగానే సాగినా ఆ తర్వాతి నుండి సర్వర్ మొరాయించడం మొదలయ్యిందన్నారు. దరఖాస్తు నింపేంత వరకు అంతా సజావుగానే సాగినా చివర్లో సబ్మిట్ చేశాక దాన్ని తీసుకోవడం లేదన్నారు. గంట సేపటి దాకా వేచి చూసినా ప్రయోజనం ఉండడం లేదన్నారు. ఈ నెల 20 గడువు విధించడం, ఇంత తక్కువ గడువులోనూ సర్వర్ సతాయించి మొరాయించడం అప్లికేషన్లను తీసుకోకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. గత వారం రోజులుగా సర్వర్ సతాయిస్తున్నా ప్రభుత్వం సమస్యను పరిష్కరించడం లేదన్నారు. మరియు తహసీల్దార్ కార్యాలయంలో కూడా ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పొందడానికి లబ్దిదారులు ఆఫీసు వద్ద బారులు తీరుతున్నారని అయినా సర్వర్ మొరాయించడం వల్ల ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మరియు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చింతల గంగాధర్, రాష్ట్ర సంయుక్త కార్య నిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థతని చాటిన విశాఖ పోలీసులు

-ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణనీ పరామర్శించిన కర్రి వేణుమాధవ్

విశాఖపట్నం జూన్16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ కుటుంబ సభ్యులను వారి కుమారుడు సతీమణి శ్రీమతి జ్యోతి శరత్ ఇది మిత్రుడు ప్రముఖ ఆడిటర్ జీవి ని కిడ్నాప్ చేయడం విశాఖ ప్రముఖులను కిడ్నాప్ చేయడం ఉత్తరాంధ్ర సంస్కృతిలో జరిగిన చెడు దుర్ఘటనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికారి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్అన్నారు.ఇటువంటి ఆలోచన విధానాన్ని ఆదిలోనే తుంచే విధంగా గంటల వ్యవధిలో చేదించి ఎటువంటి క్రైమ్ జరగకుండా క్రైమ్ మనస్తత్వం ఉన్నవారికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ విశాఖ పోలీసుల సమర్థతని చాటారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఎంపీ ఎంవీవి సత్యనారాయణ గారిని ఫోన్లో పరామర్శించారు ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి ఆలోచన ఉన్నవారు కూడా పోలీస్ సమర్థతను చూసి భయపడే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈపీఎఫ్‌వో చందాదారులకు అధిక పింఛన్‌కు వెసులుబాటు

-దరఖాస్తులకు తుది గడువు జూన్ 26

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ఉద్యోగుల భవిష్య నిధి (ఇఖఈూ) విషయంలో సుప్రీంకోర్టు తీర్పు దయ చూపినా ఆ మేరకు ఫలితం అందే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి అవగాహనా లోపమే పెద్ద శాపంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీలింగ్‌తో పని లేకుండా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో)లోని చందాదారులకు అధిక పింఛను పొందే వెసులుబాటు కలిగింది. 2022 నవంబరు 4వ తేదీ నాటి తీర్పు మేరకు అమలుకు ఈపీఎఫ్‌వో 2022 డిసెంబరు 29న ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేసింది. వెబ్‌సైట్‌లో ప్రత్యేక ఆప్షన్ అందుబాటులోకి తెచ్చారు. సంస్థలు దీనిపై పెద్దగా శ్రద్ధ చూపనట్టు తెలుస్తోంది. దీంతో పెద్ద సంఖ్యలో అర్హులైన ఉద్యోగులు, కార్మికులు, పింఛనుదారులు ఉన్నా ఆ స్థాయిలో స్పందన కనిపించడం లేదు. ఈపీఎఫ్‌వో ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నా ఫలితం స్వల్పంగానే ఉంటోంది.

జీతంలో 12 శాతం చొప్పున ఉద్యోగి అంతే మొత్తంలో సంస్థ కలిపి ఈపీఎఫ్‌వో చందా చెల్లిస్తారు. గరిష్ఠంగా రూ.15 వేల వేతనం అందే ఉద్యోగులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూరేది. కానీ సుప్రీం కోర్టు తీర్పుతో అధిక పింఛను అమల్లోకి వచ్చింది. సీలింగ్‌తో సంబంధం లేకుండా అధిక వేతనంపై అధికంగా పింఛను పొందే సదుపాయం కలిగింది. సంస్థ, ఉద్యోగి కలిపి ఉమ్మడి ఆప్షన్ ఇచ్చే విధంగా ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి ఈపీఎఫ్‌వో అప్లికేషన్ ఫర్ జాయింట్ ఆప్షన్ అనే పేరుతో లింకును వెబ్ సైటులో అందుబాటులోకి తెచ్చింది.

అర్హులు వీళ్లే..

సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఈపీఎఫ్‌వో పరిధిలోకి వచ్చే ఉద్యోగులు, కార్మికులు, పింఛనుదారులు అధికపింఛను పొందేందుకు యాజమాన్యం/యజమానితో కలిసి ఉమ్మడి ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. 2014 సెప్టెంబరు 1కి ముందు ఈపీఎఫ్‌వోలో చందాదారులుగా చేరి, ఆ తర్వాత సర్వీసులో కొనసాగుతూ అధిక వేతనంపై చందా చెల్లిస్తూ ఈపీఎఫ్ చట్టంలోని పేరా నం.11 (3) ప్రకారం ఉమ్మడి పెన్షన్ ఆప్షన్ ఇవ్వని పింఛనుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. సందేహాలు ఉంటే ఈపీఎఫ్‌వో సిబ్బందిని సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చు. 1995కి ముందు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ప్రయోజనం పొందేవారు. ప్రైవేటు రంగంలో పనిచేసే ఉద్యోగులు సామాజిక భద్రతకు వీలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం 1995లో కీలక నిర్ణయం తీసుకొంది. ఈ పథకాన్ని ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్-1995 (ఈపీఎస్) అని పిలుస్తారు. బేసిక్ సేలరీ, డీఏ కలుపుకొని రూ.15 వేలు ఉన్న ఉద్యోగులకు మాత్రమే ఈపీఎస్ వర్తిస్తుందనే నిబంధన ఉండేది. ఇప్పుడు గరిష్ఠ వేతనంపై పింఛను ఎంచుకొనే వెసులుబాటు కల్పించారు.

ఇలా చేయాలి..

ఈపీఎఫ్ అధికారిక వెబ్‌సైటు లిలిలి.వజూటతినిటతిజీ.ణనీల.తిని లోకి వెళ్లాలి. హోంపేజీలో అప్లికేషన్ ఫర్ జాయింట్ ఆప్షన్ లింకును క్లిక్ చేయాలి. తర్వాత ఈపీఎస్ చట్టంలోని 11(3) కింద ఆప్షన్ దరఖాస్తును క్లిక్ చేయాల్సి ఉంటుంది. దీనిని భవిష్య నిధి యూనివర్సల్ నంబరు(యూఏఎన్) ఖాతా ద్వారా పూర్తి చేయాలి. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబరు ఉండాలి. చందాదారు ఆధార్ నంబరు, పుట్టిన తేదీ తదితర వివరాలు ఈపీఎఫ్‌వో రికార్డులతో సరిపోవాలి. ఈపీఎఫ్‌వో దరఖాస్తు గడువును ఈ నెల (జూన్) 26 వరకూ పొడిగించింది.

నేడు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలు

మెదక్, జూన్ 16:(నేటినిజం ప్రతినిధి):రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం 80 గిరిజన గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిసున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలలో ప్రజలు గిరిజన సంప్రదాయ దుస్తుల్లో ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామ సభలో ఆరు రకాల ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడంతో పాటు గిరిజనుల సంక్షేమం కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా హోదా కల్పించిన విషయాన్ని, విద్య, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్, బంజారా భవనం , ఆదివాసీ భవనం ఏర్పాటు, కొమరం భీం, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్న విషయాలను గిరిజన ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలతో మాట్లాడించి, సన్మానాలు చేయాలని అన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,లబ్ధిపొందిన వివరాలతో ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరించి పంపిణి చేయాలని, అదేవిధంగా డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించాలన్నారు. 57 గ్రామ పంచాయతీలకు నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానలకు శంఖుస్థాపన ఏర్పాట్లు చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మెదక్ మండలం మల్కాపూర్ తండాలో ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాసాయిపేట మండలం రామంతా పూర్ తండాలో నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి కార్యక్రమ లో పాల్గొంటారని ఆయన తెలిపారు .

స్వావలంబనపై బెంగళూరులో జరిగిన ఎంఒడి కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 16:రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ జూన్ 16, 2023న కర్ణాటకలోని బెంగళూరులో 'రక్షణ తయారీలో స్వావలంబన'పై జరిగిన రక్షణ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఉభయ సభలకు చెందిన కమిటీ సభ్యులు రక్షణలో 'ఆత్మనిర్భర్త' సాధించడానికి రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఒడి) తీసుకున్న కార్యక్రమాలు మరియు నిర్ణయాల కారణంగా ఇప్పటివరకు సాధించిన పురోగతి గురించి పార్లమెంటుకు వివరించబడింది.దేశ భద్రతను పెంపొందించడానికి మరియు సాయుధ దళాలను సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దృష్టాంతంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాన్ని రక్షణ మంత్రి హైలైట్ చేశారు.స్వావలంబనను నిర్ధారించడానికి అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటిగా పేర్కొంటూ లక్ష్యాన్ని సాధించడానికి అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీటిలో మూలధన వ్యయంతో సహా రక్షణ బడ్జెట్‌లో స్థిరమైన పెరుగుదల ఉంటుంది; 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయ పరిశ్రమకు రక్షణ మూలధన సేకరణ బడ్జెట్‌లో రికార్డు స్థాయిలో 75 శాతం కేటాయించడం మరియు సానుకూల స్వదేశీ జాబితాలను జారీ చేయడం గమనించదగ్గ అంశం.

ప్రభుత్వ నిర్ణయాలు సానుకూల ఫలితాలు చూపుతున్నాయని నేడు దేశీయంగా జలాంతర్గాములు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు మరియు ఆయుధాలను తయారు చేస్తోందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న రక్షణ పరిశ్రమ దేశీయ అవసరాలను తీర్చడమే కాకుండా స్నేహపూర్వక దేశాల భద్రతా అవసరాలను కూడా తీర్చగలదని ఆయన అన్నారు. "గత ఆర్థిక సంవత్సరంలో మన రక్షణ రంగ ఉత్పత్తి లక్ష కోట్ల రూపాయలను దాటగా, ఎగుమతులు 16,000 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. రక్షణ రంగం మరియు దేశం మొత్తం సరైన మార్గంలో ఉన్నాయనడానికి ఇది నిదర్శనం" అని ఆయన అన్నారు.

భావజాలంతో సంబంధం లేకుండా సంపూర్ణ స్వావలంబన లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వర్గాల నుండి ఎల్లప్పుడూ ఏకాభిప్రాయం ఉందని రక్షణ మంత్రి ప్రశంసించారు. "భారతదేశాన్ని దిగుమతిదారుగా కాకుండా రక్షణ ఎగుమతిదారుగా మార్చాలనుకుంటే 'నేషన్ ఫస్ట్' అనే ఆలోచనతో ప్రతి పరిస్థితిలో మనం కలిసి నిలబడాలి. అప్పుడే ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం" అని అన్నారు.

చర్చ సందర్భంగా కమిటీ సభ్యులు విలువైన సలహాలు ఇవ్వడంతో రక్షణ మంత్రి ప్రశంసించారు. ఆయన సూచనలను పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు.

రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ అజయ్ భట్; చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్; రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే; సెక్రటరీ (మాజీ సైనికుల సంక్షేమం) శ్రీ విజయ్ కుమార్ సింగ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి సెక్రటరీ మరియు డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దార్శనిక నాయకత్వంలో స్వయం సమృద్ధ భారత్ ఎదుగుతోంది: డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే

న్యూఢిల్లీ, జూన్ 16:మోదీ ప్రభుత్వం 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర భారీ పరిశ్రమల శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వపు అత్యాధునిక విధానాలు బలమైన హరిత భారతదేశాన్ని నిర్మిస్తునాన్నయన్నారు. ప్రధాని మోదీ దార్శనిక నాయకత్వంలో దేశం ఎంతగానో ఎదుగుతోందని కూడా అన్నారు. ఆయన లక్ష్యాలలో ప్రధానమైనది దేశాన్ని స్వయం సిద్ధం చేయటమని, అందులో తయారీ రంగానిది కీలకపాత్ర అని గుర్తు చేశారు. మేకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికే తయారీ రంగ ప్రాధాన్యాన్ని స్పష్టం చేసిందన్నారు. స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించే పనిలో భారీ పరిశ్రమల శాఖ ఇప్పటికే నిమగ్నమైందని, సానుకూల ఫలితాలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. గతంలో ఎన్నో వస్తువులకు విదేశాలమీద ఆధారపడుతూ ఉండగా ఇప్పుడు వాటి తయారీ భారతదేశంలోనే జరగటం గర్వకారణమన్నారు. దీంతోబాటు చాలా రంగాలలో కొత్తగా ఉద్యోగావకాశాలు కూడా భారీగా పెరిగిన సంగతి ప్రస్తావించారు.

ఆటోమొబైల్ ఆటో పరికరాల తయారీలోనూ, అడ్వాన్స్ ఆటోమోటివ్ టెక్నాలజీ ఉత్పత్తులలోనూ లోనూ స్వదేశీ తయారీని ప్రోత్సహించటానికి భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ పిఎల్ఐ పథకాన్ని అమలు చేయటం ప్రారంభించిందని, ఇందుకోసం రూ.25,939 కోట్ల మేరకు బడ్జెట్ లొ కేటాయించిందని చెప్పారు. సన్ రూఫ్, ఆటోమేటిక్ బ్రేక్స్, కాలుష్య హెచ్చరిక వ్యవస్థ. టైర్ల వత్తిడి పర్యవేక్షణ వ్యవస్థ లాంటివాటికోసం ఇతర దేశాల మీద ఆధారపడాల్సి వచ్చేదని, కానీ పిఎల్ఐ పథకం ప్రవేశపెట్టిన తరువాత వీటి తయారీ స్వదేశంలోనే జరగటానికి ఆసరా దొరుకుతుందని చెప్పారు. పైగా, ఈ రంగంలో అదనంగా 1.48 లక్షల ఉద్యోగాల కల్పన కూడా జరుగుతుందన్నారు.

ఎలక్ట్రానిక్ వాహనాల వేగవంతపు తయారీ (ఫేమ్) పథకం 2019 లో ప్రారంభమైన విషయం డాక్టర్ పాండే ప్రస్తావించారు. రెండో దశ 'ఫేమ్' కింద 5.80 లక్షల ద్విచక్రవాహనాలు, 74,063 త్రిచక్ర వాహనాలు, 6,784 కార్లు, 3738 బస్సులు అమ్ముడయ్యాయన్నారు. మోదీ ప్రభుత్వం ఈ రోజు దేశంలో కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించగలిగిందన్నారు. రోజుకు 13,98,184 కిలోల చొప్పున కర్బన ఉద్గారాలు తగ్గటానికి విద్యుత్ వాహనాలు కూడా కారణమన్నారు. అదే సమయంలో 34 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్ ఆదా అవుతున్నాయని, ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ప్రత్యేక చొరవ కారణంగా 49 కోట్ల కిలోల కర్బన ఉద్గారాలు తగ్గుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం మూడు ఓఎంసీ లతో ఒప్పందం కుదుర్చుకోవటం వల్ల హైవేలలో పెట్రోల్ పంపుల దగ్గర 7,432 ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటవుతున్నాయని, ఇందుకోసం రూ.800 కోట్లు కేటాయించామని మంత్రి డాక్టర్ పాండే వెల్లడించారు. ఛార్జింగ్ కు పట్టే సమయం తగ్గంచటానికి ఎఆర్ఏఐ సంస్థ ప్రత్యేకంగా 100 కిలోవాట్ డీసీ ఫాస్ట్ చార్జర్లు రూపొందించిందన్నారు.

అన్ని రంగాల అభివృద్ధి మీద దృష్టి పెట్టిన భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ

భారతదేశం స్వయం సమృద్ధం కావాలంటే తప్పనిసరిగా దిగుమతులు తగ్గించి స్వదేశీ తయారీని పెంచాల్సి ఉందన్నారు. ఇదే ఆలోచనతో భారీ పరిశ్రమల శాఖ ముందుకు వెళుతోందని, అన్ని రంగాల మీద దృష్టి సారించిందని చెప్పారు. టీ పరిశ్రమలోని ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ ఏవై సీఎల్ ఇందుకు నిదర్శనమన్నారు. నిరుటి కంటే 431% అదనంగా ఎగుమతులు చేసి రికార్డు సృష్టించిందన్నారు.

స్వదేశీ ఆయుధాలు నావికాదళ సామర్థ్యానికి దోహదపడుతున్నాయి

భారత నావికాదళ యుద్ధనౌక మీద పెట్టిన అత్యంత వేగవంతమైన ఫిరంగి, భారతదేశం రక్షణ రంగంలో స్వావలంబన సాధిస్తున్నదని అనటానికి నిదర్శనమని డాక్టర్ పాండే అన్నారు. బీహెచ్ఈఎల్ తయారు చేసిన మందుగుండుతో ఇది సులభంగా లక్ష్యాలను సాధించగలదని చెప్పారు. అంతకు ముందున్న ఫిరంగి కేవలం 16 నుంచి 18 కిలోమీటర్ల లక్ష్యాన్ని మాత్రమే ఛేదించగలిగేది. కానీ ఇప్పుడు తయారవుతున్న సూపర్ రాపిడ్ గన్ మౌంట్స్ వలన 32 నుంచి 35 కిలోమీటర్ల లక్ష్యాన్ని కూడా ఛేదించవచ్చు.

బీహెచ్ఈఎల్ ఇప్పటిదాకా భారత నావికాదళానికి 44 ఫిరంగులు అందజేయగా మరో 54 తయారీలో ఉన్నాయి.

హైదరాబాద్‌లో ఉత్సాహంగా ప్రారంభమైన మూడు రోజుల జి-20 అగ్రికల్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 16:జి-20 వ్యవసాయ కార్యవర్గం (ఏడబ్ల్యూజి) ఆధ్వర్యంలో వ్యవసాయ మంత్రుల 3 రోజుల సమావేశం ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి 200 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. వ్యవసాయ ప్రాధాన్య రంగాలపై సమావేశంలో చర్చిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ అంశాలు ఈ సంవత్సరం వ్యవసాయ కార్యవర్గానికి ఆధారం. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆహార భద్రత మరియు పౌష్టికాహారం పట్ల భారతదేశం పూర్తి నిబద్ధతతో ఉందని, దానికి అనుగుణంగా విధానాలు రూపొందించబడి విజయవంతంగా అమలు జరిగేలా చూస్తోందని శ్రీ తోమర్ అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో ఈసారి జి-20 అధ్యక్ష బాధ్యతలు భారతదేశం నిర్వర్తిస్తోందని కేంద్ర మంత్రి శ్రీ తోమర్ అన్నారు. దీని కింద వ్యవసాయ కార్యవర్గ సమావేశం 15-17 జూన్ 2023 మధ్య హైదరాబాద్‌లో నిర్వహించబడుతోంది. వ్యవసాయ కార్యవర్గం యొక్క ప్రాధాన్యతా రంగాలు-(ఎ) ఆహార భద్రత మరియు పోషకాహారం సామాజిక రక్షణ వ్యవస్థలను మెరుగుపరచడంపై దృష్టి సారించినట్లు శ్రీ తోమర్ చెప్పారు. వ్యవసాయ-వైవిధ్యీకరణను ప్రోత్సహిస్తుంది మరియు ఆహార భద్రతను పెంచుతుంది. (బి) రెండవది సుస్థిర వ్యవసాయం మరియు హరిత మరియు శీతోష్ణస్థితిని తట్టుకోగల వ్యవసాయానికి ఆర్థిక సహాయం చేయడం. వాతావరణాన్ని తట్టుకునే సాంకేతికతలు మరియు స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తి కోసం వ్యవసాయ వ్యవస్థ నమూనాలపై దృష్టి సారించిన వాతావరణ స్మార్ట్ విధానం. (సి) మూడవది చిన్న మరియు సన్నకారు రైతులు, మహిళలు మరియు యువత కోసం మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. సాంకేతికత మరియు పెట్టుబడిని పంచుకోవడం మరియు విలువ గొలుసుల స్థితిస్థాపకత మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి వ్యవసాయ విలువ గొలుసులు మరియు ఆహార వ్యవస్థలతో కూడిన ఆర్థిక అవకాశాలను పెంచడం. (డి) నాల్గవది డిజిటల్ పబ్లిక్ గూడ్స్‌గా ప్రామాణిక వ్యవసాయ డేటా ప్లాట్‌ఫారమ్‌లకు ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ పరివర్తన కోసం డిజిటలైజేషన్ మరియు కొత్తగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ ఆహార రంగాన్ని మార్చేందుకు డిజిటల్ టెక్నాలజీలపై వివిధ సెషన్లలో చర్చ జరుగుతోంది.

వ్యవసాయ రంగంలో భారతదేశం చాలా సుసంపన్నంగా మరియు శక్తివంతంగా ఉందని అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రపంచ ప్రయోజనాల కోసం దాని జ్ఞానాన్ని మరియు అనుభవాన్ని పంచుకుంటామని, భవిష్యత్తులో కూడా మనం సిద్ధంగా ఉంటామని శ్రీ తోమర్ అన్నారు. గత తొమ్మిదేళ్లలో దేశంలో వ్యవసాయరంగంలో అనేక కొత్త కోణాలు ఏర్పడ్డాయని తద్వారా మధ్యతరహా రైతుల నుంచి చిన్నకారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. వాతావరణ మార్పులు, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ దిశగా భారతదేశం చొరవతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన అంతర్జాతీయ మిల్లెట్స్ (శ్రీ అన్న) ఉత్సవాలను దేశంలోనూ ప్రపంచంలోనూ జరుపుకుంటున్నారు. దీనితో పాటు భారతదేశం కూడా పంటల వైవిధ్యీకరణపై రైతుల్లో అవగాహన తీసుకువస్తోంది. వాతావరణానికి అనుకూలమైన రకాలను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అభివృద్ధి చేసింది. సేంద్రీయ మరియు సహజ వ్యవసాయం మరియు స్థిరమైన వ్యవసాయ వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా రైతులు మరియు వ్యవసాయ రంగం పురోగతికి భారతదేశం సిద్ధంగా ఉంది. జి-20 వంటి సమూహాలు వ్యవసాయ సవాళ్లను పరిష్కరించడానికి ఒక సాధారణ వ్యూహాన్ని రూపొందించడంతో సహా గొప్ప ప్రయోజనాన్ని కలిగి ఉన్నాయి.

వ్యవసాయ రంగంలో ప్రభావవంతమైన విధానాలతో పాటు మార్గదర్శక కార్యక్రమాలు అమలు చేయబడ్డాయని తెలిపారు. మన ఆహార వ్యవస్థలకు ఆచరణాత్మక మరియు స్థిరమైన పరిష్కారాలు అమలు చేయబడ్డాయని శ్రీ తోమర్ చెప్పారు. ఈ ప్రయత్నాలు మన వ్యవసాయ ప్రకృతి దృశ్యాన్ని మెరుగుపరచడానికి డిజిటల్ పరిష్కారాలను అవలంబించడం మరియు ప్రోత్సహించడంలో ప్రభుత్వం మరియు వాటాదారుల కీలక పాత్రను నొక్కి చెప్పడం ద్వారా డిజిటల్ వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను తెలిపాయి. అనేక వ్యవసాయోత్పత్తులలో భారతదేశం ప్రపంచంలో మొదటి లేదా రెండవ స్థానంలో ఉందని ఆయన అన్నారు. అలాగే భారతదేశం నుండి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి నిరంతరం పెరుగుతోంది ఇది రైతులకు ఖచ్చితంగా ప్రయోజనం చేకూరుస్తుంది. సమిష్టి చర్య యొక్క పరివర్తన శక్తిని ప్రదర్శించే వివిధ దేశాల మంత్రుల భాగస్వామ్యంతో 'ఒకే భూమి, ఒకే కుటుంబం మరియు ఒక భవిష్యత్తు' అనే స్ఫూర్తితో ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

విలేఖరుల సమావేశంలో కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి, సుశ్రీ శోభా కరంద్లాజే మరియు కేంద్ర వ్యవసాయ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజా కూడా పాల్గొన్నారు.

జి20 యొక్క వ్యవసాయ కార్యవర్గ (ఏడబ్ల్యూజి) మంత్రివర్గ సమావేశం ఈ రోజు జూన్ 15న హైదరాబాద్‌లో ప్రారంభమైంది. జి20 సభ్య దేశాలు, ఆహ్వానించబడిన దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థల నుండి 200 మందికి పైగా ప్రతినిధులు, మంత్రులు మరియు డైరెక్టర్ జనరల్‌లతో సహా ఈ సమావేశానికి హాజరయ్యారు.

మూడు రోజుల జి20 అగ్రికల్చర్ సదస్సులో మొదటి రోజు గౌరవనీయులైన కేంద్ర సహాయ మంత్రి, ఎంఒఏఎఫడబ్ల్యూ శ్రీ కైలాష్ చౌదరి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించడంతో మంత్రుల సమావేశం ప్రారంభమైంది. వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో సాధించిన విజయాలను ఎగ్జిబిటర్లు ప్రదర్శించారు.

ఎగ్జిబిషన్‌లో వేస్ట్ టు వెల్త్ మేనేజ్‌మెంట్, పోస్ట్ హార్వెస్ట్, స్మార్ట్ ఫ్రెసిషన్ అగ్రికల్చర్, అగ్రి ఇన్నోవేషన్స్, వాల్యూ చైన్ మేనేజ్‌మెంట్ మొదలైన రంగాలలో 71 స్టాల్స్ ఉన్నాయి. 71 స్టాల్స్‌లో 15 స్టాల్స్‌ను ఐకార్ ఇన్‌స్టిట్యూట్‌లు మరియు వారి పరిశోధనా సంస్థలు ప్రదర్శించాయి. ఇతర మంత్రిత్వ శాఖలు 07 స్టాల్స్‌ను ప్రదర్శించాయి. 09 స్టాళ్లను ప్రైవేట్ కంపెనీలు ఏర్పాటు చేశాయి. అగ్రి స్టార్టప్‌లకు వారి కార్యకలాపాలు, విజయాలు మరియు పురోగతిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి 33 స్టాళ్లు ఇవ్వబడ్డాయి మరియు మిగిలిన 07 స్టాల్స్‌ను తెలంగాణ ప్రభుత్వం ఇటీవల సాధించిన విజయాలను ప్రదర్శించేందుకు కేటాయించారు.

ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం తర్వాత సభ్య దేశాలు, ఆహ్వానించబడిన దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో వ్యవసాయ డిప్యూటీల సమావేశానికి కేటాయించబ

నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్పు

న్యూఢిల్లీ, జూన్ 16:నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్చుతూ నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ ప్రత్యేక సర్వసభ్య సమావేశం తీర్మానం ఆమోదించింది. సొసైటీ ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించారు.

న్యూ ఢిల్లీలోని తీన్ మూర్తి ప్రాంగణంలో భారతదేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన వారి పేరిట ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2016లో ప్రతిపాదించారు.

25-11-2016 న జరిగిన నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ 162 వ సమావేశంలో తీన్ మూర్తి ఎస్టేట్‌లో ప్రధాన మంత్రుల మ్యూజియం నిర్మాణం చేపట్టడానికి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి సంగ్రహాలయం పేరిట నిర్మించిన మ్యూజియంను దర్శించడానికి ప్రజలకు 2022 ఏప్రిల్ 21 నుంచి అనుమతి ఇస్తున్నారు.

ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా మ్యూజియం పేరు ఉండాలని నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ కార్యవర్గం అభిప్రాయపడింది. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ కోసం సాగిన కృషి, దేశాభివృద్ధికి ప్రధానమంత్రిగా పనిచేసిన వారు అందించిన సహకారాన్ని గుర్తు చేసే విధంగా సంగ్రహాలయ రూపుదిద్దుకుంది. పూర్తిగా నవీకరించబడిన మ్యూజియం కొత్తగా నిర్మించిన భవనం లో పనిచేస్తుంది. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జీవితం , దేశాభివృద్ధికి నెహ్రూ అందించిన సహకారంపై సాంకేతికంగా అధునాతన ప్రదర్శనలతో ఇప్పుడు మ్యూజియంలో ప్రదర్శిస్తున్నారు. దేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. మన ప్రధానులు వివిధ సవాళ్లను ఎదుర్కొని దేశాన్ని ఈ విధంగా అభివృద్ధి పథంలో నడిపించారు అనే అంశాలు మ్యూజియం ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తాయి. ప్రధాన మంత్రులందరినీ గుర్తించి గౌరవించే విధంగా ఏర్పాటైన మ్యూజియం సందర్శకులకు ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం కల్పిస్తుంది.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ నృపేంద్ర మిశ్రా పేరు మార్చాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రధాన మంత్రుల మ్యూజియం ప్రజాస్వామ్య విలువలకు దేశం కట్టుబడి ఉందని తెలియజేస్తుందని అన్నారు.

సొసైటీ ఉపాధ్యక్షుడు, రక్షణ శాఖ మంత్రి, శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పేరు మార్పు ప్రతిపాదనను స్వాగతించారు. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి శ్రీ నరేంద్ర మోదీ వరకు దేశాభివృద్ధికి ప్రధాన మిత్రులందరి సహకారం వారి ప్రతిస్పందనలను మ్యూజియం ప్రదర్శిస్తుంది అని అన్నారు. వివిధ సవాళ్లు ఎదుర్కొని ప్రతి ఒక్క ప్రధాని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రధానమంత్రిని ఒక వ్యవస్థగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. వివిధ ప్రధాన మంత్రుల ప్రయాణాన్ని ఇంద్రధనస్సుతో పోల్చిన మంత్రి ఇంద్రధనస్సు అందాన్ని రంగులు ఎక్కువ చేస్తాయన్నారు. కొత్త పేరుతో మ్యూజియం దేశ ప్రధాన మంత్రులందరికీ గౌరవం కల్పిస్తుందన్నారు.

సామాజిక వర్గాల వారీగా ప్రాతినిధ్యం కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖదీర్

నల్లగొండ టౌన్, జూన్ 16: ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు సామాజిక వర్గాల ప్రకారం రాజకీయ రంగంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖదీర్ డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 56శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంత వరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడం లేదని ఆరోపించారు. రాజ్యాధికారంతోనే ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, ఉద్యోగం లభిస్తుందన్నారు. పేదలకు రాజ్యాధికారం వచ్చిన రోజు కష్టాలు ఉండవన్నారు. బీసీ బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు.

న్యూఢిల్లీలో నిర్వహించే 'వరల్డ్ ఫుడ్ ఇండియా-2023'లో అంతర్జాతీయ భాగస్వామ్యంపై భారత్‌లోని విదేశీ దౌత్య ప్రతినిధులతో కేంద్ర ఆహార తయారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ రౌండ్ టేబుల్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 16: న్యూఢిల్లీలో నిర్వహించే 'వరల్డ్ ఫుడ్ ఇండియా-2023' (డబ్ల్యూఎఫ్ఐ)లో అంతర్జాతీయ భాగస్వామ్యంపై చర్చించడం కోసం కేంద్ర ఆహార తయారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ఇవాళ న్యూఢిల్లీలోని సుష్మాస్వరాజ్ భవన్‌లో విదేశీ దౌత్య కార్యాలయ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసింది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 2023 నవంబర్ 3 నుంచి 5వ తేదీవరకూ రెండో 'వరల్డ్ ఫుడ్ ఇండియా-2023'ను మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. భారత ఆహార తయారీ రంగం సామర్థ్యాన్ని ప్రదర్శించడం ద్వారా అంతర్జాతీయ భాగస్వాముల నుంచి సహకారం, పెట్టుబడులను ఆహ్వానించడం ఈ ప్రదర్శన లక్ష్యం. అలాగే అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరం-2023 కార్యకలాపాల్లో భాగంగానూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందున 'శ్రీ అన్న' (చిరుధాన్యాలు), సేంద్రియ ఉత్పత్తులతో స్వదేశీ తయారీ వంటకాలు వగైరాలను ప్రధానంగా ప్రదర్శించనుంది.

ఈ రౌండ్ టేబుల్ చర్చాగోష్ఠికి కేంద్ర ఆహార తయారీ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీమతి అనితా ప్రవీణ్, విదేశీ వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ప్రభాత్ కుమార్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఇందులో మొత్తం 47 దేశాల రాయబారులు, హైకమిషనర్లు, ఇన్‌చార్జి దౌత్యాధికారులు, ఇతర సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. విదేశీ వ్యవహారాలు, ఆహార తయారీ పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖల నుంచే కాకుండా 'అపెడా', 'ఎంపెడా', ఇతర కమోడిటీ బోర్డులకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా హాజరయ్యారు. అలాగే 'డబ్ల్యూఎఫ్ఐ' నిర్వహణ సంబంధిత సంస్థలు (ఫిక్కి, ఇన్వెస్ట్ ఇండియా అండ్ ఇవైల ప్రతినిధులు కూడా చర్చల్లో పాలుపంచుకున్నారు.

ఈ చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులకు ఆహార తయారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి, విదేశీ వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రదర్శనకు సంబంధించిన వివిధ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆహార భద్రతలో భారత్ పోషిస్తున్న విశిష్ట పాత్ర గురించి, దేశంలోగల విస్తృత వనరులుసహా భారీ వినియోగదారు సమూహం తదితరాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఇవన్నీ అంతర్జాతీయ భాగస్వాముల పెట్టుబడులను విశేషంగా ఆకర్షించగల అంశాలని పేర్కొన్నారు. 'డబ్ల్యూఎఫ్ఐ'లో భాగంగా ఆహార తయారీ సంబంధిత వివిధ ఉప-రంగాలు, యంత్ర పరికరాలు, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరత అవకాశాలు వగైరాలన్నీ ప్రముఖంగా ప్రదర్శించబడతాయని తెలిపారు.

ప్రదర్శన నిర్వహణ సన్నాహాలు, భాగస్వామ్య/వ్యాపార సంస్థలకు అందుబాటులోగల అవకాశాల గురించి ఈ చర్చగోష్ఠిలో అధికారులు కూలంకషంగా వివరించారు. ప్రస్తుత ప్రపంచ ఆహార పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రదర్శన నిర్వహణకుగల ప్రత్యేక ప్రాధాన్యాన్ని రాయబార కార్యాలయాల ప్రతినిధులందరూ ప్రశంసించారు. తమతమ దేశాల నుంచి అధిక సంఖ్యలో భాగస్వాములు పాల్గొనేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ముఖ్యంగా తమ దేశాల్లో ఆహార తయారీ రంగం నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాలుపంచుకునేలా చూస్తామని ప్రకటించారు.

వరల్డ్ ఫుడ్ ఇండియా-2023ను విజయవంతం చేయడంలో వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు/ప్రభుత్వ సంస్థలు (వాణిజ్య, ఆయుష్, 'దోనర్', 'ఎంఎస్ఎంఇ' మంత్రిత్వ శాఖలుసహా కమోడిటీ బోర్డులు వగైరా) తమతమ బలాలు, బలగాల తోడ్పాటుతో కృషి చేయనుండటంతో ఇది "సంపూర్ణ ప్రభుత్వం" భావనను ప్రస్ఫుటం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమ నిపుణుల సమావేశాలు, బి2బి/జి సమావేశాలు, ప్రదర్శనలు, ఫుడ్ స్ట్రీట్ (ప్రత్యేకంగా తయారు చేసిన ఆహార పదార్థాలు రుచి చూపే ప్రాంగణం), 'రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్' (ఆర్‌బిఎన్ఎం) వంటి కార్యక్రమాల నిర్వహణకూ ప్రణాళిక సిద్ధమైంది. ప్రదర్శనలో పాల్గొనే భాగస్వాములకు ఇవన్నీ తమ విశిష్ట విలువను అవగతం చేస్తాయి.

లింగ వివక్ష లేని సమ్మిళిత, సమగ్ర విధానాలతో వాతావరణ సంబంధిత అంశాలు అమలు జరగాలి- కేంద్ర మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ

న్యూఢిల్లీ, జూన్ 16: 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి-రూపాంతరం, వృద్ధి మరియు అధిగమించండి' అనే అంశంపై తమిళనాడు మహాబలిపురం రోజుల సదస్సు ఈరోజు ప్రారంభమయింది. ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ పాల్గొన్నారు. లింగ సమానత్వం సాధన లక్ష్యంగా పనిచేస్తున్న విమెన్-20 (డబ్ల్యు 20) ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుంది. లింగ సమానత్వంపై దృష్టి సారించే లక్ష్యంతో 2015లో జీ-20 అధికారిక గ్రూప్ గా డబ్ల్యు 20 ఏర్పాటయింది.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో డబ్ల్యు 20 అధికార ప్రకటన విడుదల చేశారు. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం ప్రాధాన్యత ఇస్తున్న 5 అంశాల ఆధారంగా అధికార వర్మాణం విడుదల అయ్యింది.

వాతావరణ మార్పు, మహిళా వ్యవస్థాపకత, లింగవిభజన,క్షేత్ర స్థాయిలో మహిళా నాయకత్వం, విద్య, నైపుణ్యాభివృద్ధి సంబంధించిన అంశాలకు డబ్ల్యు 20 ప్రాధాన్యత ఇస్తుంది.

డబ్ల్యు 20 అధ్యక్షులు డాక్టర్ సంధ్య పురేచా ప్రారంభఉపన్యాసం ఇచ్చారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధిపై సంగ్రహం, వాతావరణ మార్పుల కోసం మొదటి ప్రతిస్పందించే వ్యవస్థ , ఆరోగ్యం, వేతనం అంశాలలో లింగ వివక్షపై శ్వేతపత్రం విడుదల, మహిళా వ్యవస్థాపకత అభివృద్ధి పై అధ్యక్ష హోదాలో భారతదేశం కృషిని, చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆమె వివరించారు.

డబ్ల్యు 20 అధికార ప్రకటన రూపొందించిన కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ షమిక రవి జీ-20 సభ్య దేశాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం మేరకు వసుదైవ కుటుంబం సాధనకు అధికార పత్రం రూపొందిందని అన్నారు. మహిళలు, బాలికల నాయకత్వంలో వసుదైవ కుటుంబం సాధనకు అవసరమైన మార్పు తీసుకు రావడానికి కృషి జరుగుతుందన్నారు. గతంలో ఆమోదించిన తీర్మానాల అమలుకు కృషి చేయాలని జీ-20 దేశాలను డబ్ల్యూ 20 కోరింది.

2022 బాలి లీడర్స్ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా మహిళల ఉపాధి పరిమాణం, నాణ్యతను పెంచడం, మహిళల సమానత్వం కి సంబంధించి గతంలో ఆమోదించిన తీర్మానాలు, జాతీయ లింగ వ్యూహాలను అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డబ్ల్యూ 20 కోరింది.

సమావేశంలో ప్రసంగించిన ఐక్యరాజ్య సమితి లో భారతదేశం రెసిడెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శోంబి షార్ప్ అధికార పత్రాన్ని విడుదల చేసిన డబ్ల్యూ 20ని అభినందించారు. జీ-20 అధ్యక్ష హోదాలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం 'సమిష్టి, నిర్ణయాత్మక, కార్యాచరణ-ఆధారిత' ప్రణాళికకు ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తుందని అన్నారు.

జీ-20 షెర్పా శ్రీ అమితాబ్ కాంత్ మాట్లాడుతూ లింగ సమానత్వం అంశానికి ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమూల మార్పులు రావాలని అన్నారు. ప్రగతిశీల విధానాలు అనుసరిస్తున్న డబ్ల్యూ 20ని అభినందించారు, అన్ని దేశాల మధ్య ప్రాధాన్యతా రంగాల్లో కుదిరిన అవగాహన ను వివరించారు.

మహాబలిపురంలో సదస్సు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ మహిళా సాధికారతకు పురాతన కాలం నుంచి భారతదేశం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. దీనికి ఉదాహరణ తమిళ సాహిత్య గ్రంథం తిరుక్కురల్ అని ఆమె అన్నారు. "విధ్వంసం నుంచి తప్పించుకోవడానికి జ్ఞానం ఒక ఆయుధం, శత్రువులు నాశనం చేయలేని కోట" అని తిరుక్కురల్ పేర్కొన్న అంశాన్ని ఆమె గుర్తు చేశారు.

డబ్ల్యూ 20 నిర్దేశించుకున్న లక్ష్యాల పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.కఠిన లక్ష్యాలను పట్టుదలతో కృషి చేసి సాధించాలని ఆమె అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మహిళలు కీలక పాత్ర పోషించాలని జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం ఆశిస్తుంది అని అన్నారు. వాతావరణ మార్పు, లింగం విడదీయరాని విధంగా అనుసంధానించబడి ఉంటాయని పేర్కొన్న మంత్రి మహిళలు, పిల్లలు వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రభావితం అయిన వారిలో 80% మంది మహిళలు, పిల్లలు ఉన్నారంటూ 2018 లో ఐక్యరాజ్యసమితి రూపొందించిన నివేదికను మంత్రి గుర్తు చేశారు. వాతావరణానికి సంబంధించిన అన్ని విధానాలు సమ్మిళిత, సమాన మరియు సమానమైన లింగ విధానాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని మంత్రి సూచించారు.

డిజిటల్ లింగ సమానత్వం అంశానికి జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. డిజిటల్ లింగ సమానత్వం ద్వారా కేవలం సమానత్వం సాధించడం మాత్రమే కాకుండా సాంకేతిక శిక్షణ, ఉత్పత్తుల కోడింగ్‌లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కోడెడ్ టెక్నాలజీ, సాంకేతిక ఉత్పత్తులలో చోటు చేసుకుంటున్న లింగ వివక్ష అంశాన్ని చర్చించి, సమన్యాయ పరిష్కారానికి డబ్ల్యు 20 తగిన మార్గాలు సూచించాలని మంత్రి సూచించారు. కృత్రిమ మేధస్సు ద్వారా లింగ సమానత్వ సాధనకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా మహిళలకు కలిగే ప్రయోజనాలు గుర్తించి అన్ని దేశాలలో అమలు చేయడానికి కృషి జరగాలన్నారు.

సంరక్షణ ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యతను స్మృతి జుబిన్ ఇరానీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధిలో భాగంగా అమలు చేసే సంరక్షణ సేవల వల్ల దాదాపు 300 మిలియన్ల అదనపు ఉద్యోగాలు వస్తాయన్నారు. వీటిలో 80% సేవలు మహిళల నాయకత్వం అమలు జరుగుతాయన్నారు.

డబ్ల్యు 20 సదస్సులో భాగంగా వివిధ అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయి. తమిళనాడు గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో తమిళనాడులోని అట్టడుగు స్థాయి పారిశ్రామికవేత్త ఉత్పత్తులు ప్రదర్శిస్తారు .అర్జెంటీనా, ఇండోనేషియా దేశాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలతో సహా పలువురు తమ నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఈ ప్రదర్శన వేదిక ను అందిస్తుంది.

లింగ-సంబంధిత సమస్యల పరిష్కారం లక్ష్యంగా జరిగే డబ్ల్యు 20 సదస్సు జీ-20 దేశాల మధ్య సహకార విధానాన్ని పటిష్టం చేయడానికి ఒక సమగ్ర వ్యూహాన్ని అభివృద్ధి చేయడానికి మార్గం సుగమం చేస్తుంది అని భావిస్తున్నారు.

మనం 'శ్రీ అన్న' చిరుధాన్యాల నుమనకు ఇష్టమైన ఆహారంగా స్వీకరిద్దాం.. రండి-ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 16:జి20 వ్యవసాయ మంత్రుల సమావేశం సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో మాధ్యం ద్వారా ప్రసంగించారు.

సభ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మట్లాడుతూ, ప్రముఖులు అందరి కి భారతదేశం లోకి ఇదే ఆహ్వానం అంటూ పలికారు. మానవ నాగరకత లో కేంద్ర స్థానం లో వ్యవసాయం ఉందన్నారు. వ్యవసాయ మంత్రి బాధ్యత లు ఆర్థిక వ్యవస్థ లో ఒక రంగాన్ని నిర్వహించడానికి పరిమితం కావు, అవి మానవాళి భవిష్యత్తు కోసం పాటుపడడానికి సైతం వర్తిస్తాయన్నారు. ప్రపంచం స్థాయి లో చూసినప్పుడు, వ్యవసాయం 2.5 బిలియన్ కు పైగా ప్రజల కు బ్రతుకుదెరువు ను అందిస్తున్నది. అంతగా అభివృద్ధి చెందని ప్రపంచ దేశాల (గ్లోబల్ సౌథ్) లో, వ్యవసాయం జిడిపి లో దాదాపు గా 30 శాతం తోడ్పాటు ను అందిస్తోంది; మరి 60 శాతాని కి పైచిలుకు ఉద్యోగాలు ఈ రంగం పైన ఆధారపడి ఉన్నాయన్నారు. మహమ్మారి వల్ల ఏర్పడిన సరఫరా వ్యవస్థ తాలూకు అంతరాయాలు భౌగోళిక ఉద్రిక్తత ల మరియు రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం తో ఇంకా దిగజారిపోయాయి. జలవాయు పరివర్తన, వాతావరణం లో తీవ్ర ఒడుదొడుకుల ను తరచు గా కలిగిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

వ్యవసాయ రంగం లో భారత దేశం యొక్క తోడ్పాటు ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, 'మళ్ళీ మూలాల్లోకి' (బేక్ టు బేసిక్స్) , అలాగే 'రాబోయే కాలం లోకి అడుగులు వేయడం (మార్చ్ టు ఫ్యూచర్).. ఈ రెండు విధానాల ను కలబోసినటువంటి విధానాన్ని భారతదేశం అనుసరిస్తోందన్నారు. భారతదేశం ప్రాకృతిక వ్యవసాయాన్ని ప్రోత్సహించడం తో పాటు సాంకేతిక విజ్ఞానం అందదండల తో సేద్యాని కి కూడాను ప్రాధాన్యాన్ని ఇస్తోందన్నారు. "భారతదేశం నలుమూలలా రైతులు ప్రస్తుతం ప్రాకృతిక వ్యవసాయాన్ని అవలంబిస్తున్నారు" అని ప్రధాన మంత్రి అన్నారు. వారు కృత్రిమ ఎరువుల ను గాని, లేదా పురుగు మందుల ను గాని వాడడం లేదు. వారు భూ మాత కు నవ జవసత్వాల ను అందించడంపైన, భూమి స్వస్థత ను పరిరక్షించడం పైన, 'ఒక్కొక్క నీటి చుక్క కు మరింత ఎక్కువ పంట' ను ఉత్పత్తి చేయడం పైన మరియు సేంద్రియ ఎరువుల ను వినియోగించడం, ఇంకా సస్య రక్షణ పద్ధతుల వైపు మొగ్గు చూపడం పైన శ్రద్ధ ను తీసుకొంటున్నారు. అదే కాలం లో, మా రైతులు ఫలసాయాన్ని పెంపొందింప చేయడం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివి గా ఉపయోగిస్తున్నారు. వారు వారి వ్యవసాయ క్షేత్రాల లో సౌర శక్తి ని ఉత్పత్తి చేసుకొంటూ, దానిని వినియోగం లోకి తీసుకు వస్తున్నారు. వంటల ఎంపిక లో గరిష్ఠ ప్రయోజనాల ను అందుకోవడం కోసం సాయిల్ హెల్త్ కార్డుల ను ఉపయోగించుకొంటున్నారు. అంతేకాక, పౌష్టిక పదార్థాల ను పొలం లో చల్లేందుకు మరియు వారి యొక్క పంటల స్థితి ని పర్యవేక్షించేందుకు డ్రోన్ లను వినియోగిస్తున్నారు అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ "మిశ్రిత దృష్టికోణం" వ్యవసాయం లో ఎన్నో సమన్వయ ను పరిష్కరించుకోవడాని కి అన్నింటి కంటే మంచి పద్ధతి అని తాను నమ్ముతున్నానని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

2023 వ సంవత్సరాన్ని 'చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం' గా జరుపుకొంటున్నాం అన్న సంగతి ని గురించి ప్రధాన మంత్రి చెప్తూ చిరుధాన్యాల తో పండిన అనేక భోజ్య పదార్థాల ను , అదే శ్రీ అన్నం తో తయారు చేసిన తినుబంగారాల ను ప్రముఖులు హైదరాబాద్ లో వారి ఆహారపు పళ్లేల లో గమనిస్తారు అని పేర్కొన్నారు. ఆ మహా తినుబండారాలు సేవించడానికి ఆరోగ్యదాయకం గా ఉండడం ఒక్కటే కాకుండా అవి అవి రైతుల ఆదాయాల ను అధికం చేయడం లో సాయపడతాయని ఎలాగంటే ఆ పంటల కు తక్కువ నీరు, తక్కువ ఎరువులు సరిపోతాయన్నారు. చిరుధాన్యాల చరిత్ర ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, వాటి ని వేల కొద్దీ సంవత్సరాల కు పూర్వం నుండే సాగు చేయడమైందన్నారు. అయితే, బజారు లు మరియు విక్రయ విధానం ల ప్రభావం వల్ల సాంప్రదాయికం గా పండిస్తూ వచ్చిన ఆహార పంట లు విలువ ను కోల్పోయాయని ప్రధాన మంత్రి అన్నారు. చిరుధాన్యాల లో అత్యుత్తమ అభ్యాసాల ను పరిశోధన ను మరియు సాంకేతికతల ను పరస్పరం వెల్లడి చేసుకోవడం కోసం భారతదేశం ఒక ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మిలెట్ రిసర్చ్ ను ఏర్పాటు చేస్తున్నది. ఈ సంస్థ ను ఒక ఉత్కృష్టత కేంద్రం గా తీర్చిదిద్దడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి తెలియజేస్తూ "రండి, మనం 'శ్రీ అన్నం' చిరుధాన్యాల ను మనకు నచ్చిన ఆహారం గా స్వీకరించుదాం" అని వ్యాఖ్యానించారు.

ప్రపంచం లో ఆహార భద్రత లక్ష్యాన్ని సాధించడం కోసం సామూహిక కార్యాచరణ ను ఏ విధం గా చేపట్టాలో అనే అంశం పై సంప్రదింపు లను జరపవలసిందంటూ వ్యవసాయ మంత్రుల కు శ్రీ నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. చిరకాలం నిలచి ఉండేటటువంటి మరియు సమ్మిళిత ఖాద్య వ్యవస్థల ను నిర్మించడాని కి సన్నకారు రైతుల ప్రయోజనాల పై దృష్టి ని కేంద్రీకరించే పద్ధతుల ను మనం కనుగొనాలని ఆయన సూచన చేశారు. అదే కాలం లో, నేల లో సారం, పంట యొక్క చేవ మరియు దిగుబడి మెరుగైనవి గా ఉండేటట్లు గా తగిన వ్యావసాయిక అభ్యాసాల ను మనం ఆచరించవలసివుంది అని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. పున:పోషణ ప్రధానమైనటువంటి వ్యవసాయం తాలూకు ప్రత్యామ్నాయ మార్గాల ను కనుగొనడాని కి మనకు అవసరమైన ప్రేరణ ను ప్రపంచం లోని వేరు వేరు ప్రాంతాల లో సాంప్రదాయిక అభ్యాసాలు అందించే అవకాశం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. నూతన ఆవిష్కరణ లు మరియు డిజటల్ టెక్నాలజీ ల ద్వారా మనం మన రైతుల కు సాధికారిత ను కల్పించవలసిన అవసరం ఉంది. అంతేకాదు, అంతగా అభివృద్ధి చెందనటువంటి దేశాల లో చిన్న రైతుల కోసం మరియు సన్నకారు రైతుల కోసం తక్కువ ఖర్చు కు అందుబాటు లోకి వచ్చే పరిష్కారాల ను సైతం మనం రూపొందించాలిఅని ఆయన నొక్కిపలికారు. చెత్త నుండి సంపద ను తయారు చేయడం పై పెట్టుబడుల ను పెట్టడాన్ని కొనసాగిస్తూ, వ్యవసాయపరమైనటువంటి దుబారా ను మరియు ఆహార వ్యర్థాల దుర్వినియోగాన్ని తగ్గించవలసిన మరియు తక్షణ కర్తవ్యం కూడా ఉంది అని ఆయన అన్నారు.

'ఒక ధరణి' కి స్వస్థత ను ప్రసాదించడం, 'ఒకే కుటుంబం' లో సద్భావన ను నెలకొల్పడం, ఉజ్వలమైనటువంటి 'ఒక భవిష్యత్తు' కోసం ఆశ ను రేకెత్తించడం వంటివి వ్యవసాయ రంగం లో భారతదేశం యొక్క జి20 ప్రాధాన్యాల లో భాగం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో పేర్కొన్నారు. 'దక్కన్ హై లెవల్ ప్రిన్సిపల్స్ ఆన్ ఫూడ్ సెక్యూరిటీ ఎండ్ న్యూట్రిషన్"; అలాగే చిరుధాన్యాలు, ఇంకా ఇతర తిండి గింజల కు సంబంధించినటువంటి "మహారుషి" కార్యక్రమం .. అనే ఈ రెండు నిర్దిష్ట ఫలితాలను రాబట్టడం కోసం ప్రయాస సాగుతోంది అంటూ ఆయన తన ప్రసన్నత ను వ్యక్తం చేశారు. ఈ రెండు కార్యక్రమాల కు అందించే సమర్థన సమ్మిళితమైనటువంటి, చిరకాలం మనుగడ లో ఉండేటటువంటి మరియు ఆటు పోటుల కు తట్టుకొని నిలబడగలిగేటటువంటి వ్యవసాయాని కి అండ ను ఇవ్వడమే అవుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

విశాఖలో రౌడీషీటర్లు లేకుండా చేశాం.. డీజీపీ రాజేంద్రనాథ్

అమరావతి, జూన్ 16: విశాఖలో రౌడీషీటర్లు లేకుండా చేశామని, దీంతో విశాఖ ప్రశాంతంగా ఉందని ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ అన్నారు. డీజీపీ రాజేంద్రనాథ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ? విశాఖలో కిడ్నాప్ ఘటనపై డీజీపీ రాజేంద్రనాథ్ వివరణ ఇచ్చారు. డబ్బు కోసమే కిడ్నాప్ చేశారని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగానే ఉన్నాయని వెల్లడించారు. ఏపీ క్రైమ్‌రేట్ తగ్గిందని స్పష్టం చేశారు. కిడ్నాప్ విషయం విశాఖ ఎంపీ ఫోన్ చేసి అక్కడి సీపీకి సమాచారమిచ్చారన్నారు. ఆడిటర్, ఎంపీ భార్య, కుమారుడిని కిడ్నాప్ చేసినట్టు సమాచారం వచ్చిందన్నారు. రిషికొండలో బాధితులు ఉన్నట్టు ట్రేస్ చేశామన్నారు. పోలీసులకు సమాచారం వచ్చినట్టు నిందితులకు తెలిసిందని, ఎంపీ కొడుకు, భార్య, మరో వ్యక్తిని తీసుకుని మళ్లీ పారిపోయేందుకు నిందితులు ప్రయత్నించారన్నారు. పద్మనాభపురం వరకూ వెళ్లి అక్కడ బాధితులను వదిలి పారిపోయారన్నారు.

డబ్బు కోసమే ముందుగా ఎంపీ కుమారుడిని కిడ్నాప్ చేశారన్నారు. కుమారుడితో ఫోన్ చేయించి తల్లిని రప్పించారన్నారు. గంటల వ్యవధితోనే కిడ్నాపర్లను పట్టుకున్నామన్నారు. కిడ్నాపర్లు రూ.కోటి 75లక్షలు తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు రూ.85లక్షలు రికవరీ చేశామన్నారు. కత్తితో చంపేస్తామని కిడ్

చాపకింద నీరులా సాగుతోన్న తెలంగాణ కాంగ్రెస్ 'ఆపరేషన్ ఆకర్ష్'

-పొంగులేటి , మంత్రి జూపల్లిలు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఫిక్స్

-అసంతృప్త ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. టికెట్లు దక్కే అవకాశం

-కాంగ్రెస్‌లోకి రంగారెడ్డి జిల్లా కీలక నేత, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన 'ఆపరేషన్ ఆకర్ష్' చాపకింద నీరులా సాగుతోంది.. యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కన్నడనాట కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడంతో తెలంగాణలో పార్టీకి మంచిరోజులు వచ్చినట్లయ్యింది. కాంగ్రెస్‌ను అడ్రస్ లేకుండా వ్యూహాలు పన్నిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గులాబీ పార్టీ నుంచి బయటికొచ్చిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఫిక్స్ చేసుకోగా.. వీరితో పాటు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కండువా కప్పుకోబోతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే అతి త్వరలోనే ఇంకా చాలా చేరికలు ఉన్నాయట. మూడో కంటికి తెలియకుండా కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌ను అధిష్టానం ప్రయోగిస్తోంది.

కర్ణాటక ఎన్నికల ఫలితాల ముందు వరకూ ఒక లెక్క.. ఆ తర్వాత మరో లెక్క అన్నట్లుగా కాంగ్రెస్‌లో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ఒక్క కర్ణాటకలో గెలుపు.. తెలంగాణలో ఎనలేని జోష్ నింపింది. అదేవిధంగా అగ్రనేతలపై బరువు, బాధ్యతలు మరింత పెరిగాయి. ముఖ్యంగా కర్ణాటక తర్వాత కాంగ్రెస్ తదుపరి టార్గెట్ తెలంగాణనే. ఆ ఊపుతో ఎలాగైనా సరే ఇక్కడా జెండా పాతేయాలని అధిష్టానం భావిస్తోంది. ఇందుకోసం ఎలాంటి చిన్న అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుని సద్వినియోగం చేసుకుంటోంది. 'ఆపరేషన్ ఆకర్ష్' ప్రారంభించిన కాంగ్రెస్.. బీజేపీ, బీఆర్ఎస్‌లో ఉన్న అసంతృప్త ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. టికెట్లు దక్కే అవకాశం లేదని అంచనాలో ఉన్నవారిని పార్టీలో చేర్చుకోవడమే లక్ష్యంగా కీలక నేతలు పనిచేస్తున్నారు. నేతలతో మంతనాలు మొదలుకుని కండవా కప్పేవరకూ ఎక్కడ ఎలాంటి లీకులు రాకుండా.. మూడో కంటికి అస్సలే తెలియకుండా పీసీసీ తరఫున కొందరు నేతలు పనికానిచ్చేస్తున్నారు. ఇన్నిరోజులు కాంగ్రెస్ నుంచి సిట్టింగ్, అసంతృప్తులను బీఆర్ఎస్, బీజేపీ లాగేయగా.. ఇప్పుడు మొత్తం సీన్ రివర్స్ అయ్యిందని చెప్పుకోవచ్చు. ఇప్పటికే జూపల్లి, పొంగులేటి కాంగ్రెస్ చేరిపోతుండగా వీరితో పాటు దామోదర్ రెడ్డి.. మరోవైపు సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గుర్నాథరెడ్డి కూడా అతి త్వరలోనే కండువాలు కప్పుకోబోతున్నారు. మరోవైపు.. ఎక్కడైతే తమ పార్టీలకు చెందిన కీలక నేతలను బీఆర్ఎస్, బీజేపీ టచ్ చేశాయో ఇప్పుడదే స్థానంలో అసంతృప్త నేతలను లాగేందుకు పీసీసీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చాలా చోట్ల పార్టీ పెద్దలు గ్రాండ్ సక్సెస్ అయ్యారని తెలియవచ్చింది.

మునుపటితో పోలిస్తే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ చాలా బలహీనంగా ఉందన్న విషయం జగమెరిగిన సత్యమే. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్‌కు అభ్యర్థులే లేరు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు రంగంలోకి దిగి అస్త్రశస్త్రాలన్నీ ప్రయోగించడం ప్రారంభించారు. వీలైతే టికెట్ కాని పక్షంలో కచ్చితంగా అధికారంలోకి రాగానే ప్రాధాన్యత ఉండే పదవులు ఇస్తామని హామీలిచ్చి మరీ పార్టీలోకి ఆహ్వానించారట. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లాకు చెందిన కీలక నేత, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ నేతలతో టచ్‌లోకి వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే తనతో పాటు మరో మూడు నియోజకవర్గాల్లో చెప్పిన వ్యక్తులకు టికెట్లు ఇవ్వాలని కండీషన్ పెట్టినప్పటికీ ఓకే అని చెప్పేసిందట. మరోవైపు సర్వేలు చేయించి మరీ టికెట్లు ఇస్తామన్న హామీతో కొందరు నేతలు వెనకడుగు వేస్తున్నారని తెలియ వచ్చింది. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి వస్తానని సిట్టింగ్‌లు చెప్పినా.. ఎవరైనా అసంతృప్తితో ఉన్నారని తెలిసినా చాలు నిమిషాల్లో కాంగ్రెస్ పెద్దలు.. ఆ నేతల ఇంటి ముందు వాలిపోతున్నారట. ఇక బీజేపీలోనూ అదే పరిస్థితట.మొత్తానికి ఈ చేరికల వ్యవహారంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. క్షణం తీరిక లేకుండా పార్టీలో చేరికలు, డిక్లరేషన్, మ్యానిఫెస్టోలపై పూర్తి సమయం పెట్టినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ ఎవరైనా టచ్‌లోకి వచ్చినా సరే మూడో కంటికి తెలియకుండా కాంగ్రెస్ పెద్దలు ఆపరేషన్ ఆకర్ష్ చేపడుతున్నారట. ముఖ్యంగా భేటీలు కూడా హైదరాబాద్‌లో అయితే అనుమానం వస్తుందని బెంగళూరు వేదికగా జరుపుతుండటాన్ని బట్టి చూస్తే.. కాంగ్రెస్ ఏ రేంజ్‌లో జాగ్రత్త పడుతోందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఇప్పటి వరకూ అయితే పెద్ద తలకాయలే కాంగ్రెస్‌లో చేరడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు.. ఇకపైనా, ఎన్నికల ముందు చేరికలో ఏ రేంజ్‌లో చేరికలు ఉఏంటాయో చూడాల్సిందే మరి.

ఎస్పీ గా పదోన్నతి పొందిన అదనపు ఎస్పీ శ్రీమతి టి.ఉష విశ్వనాథ్ గారిని సంగారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం.రమణ కుమార్ గారు పుష్ప గుచ్చంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు, సి.ఐ లు మరియు ఎస్ఐ.లు తదితులున్నారు పాల్గొన్నారు.

విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన పిఈటిని, హెచ్ఎం ను సస్పెండ్ చేసిన కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, జూన్ 16 (నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న పిఈటి నీ, హెచ్ఎం ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన పిఈటి ఎల్. సంగ్రామ్ ను, ఆయనకు సహకరించిన హెడ్మాస్టర్ కె. గురునాథ్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఐఐటీ జోధ్‌పూర్‌లో 1 మెగావాట్ల పైకప్పు సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభించిన ఎన్‌టీపీసీ విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్

న్యూఢిల్లీ, జూన్ 16:ఎన్‌టీపీసీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన ఎన్‌టీపీసీ విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్ (ఎన్‌వీవీఎన్), ఈ నెల 14న, రాజస్థాన్‌లోని ఐఐటీ జోధ్‌పూర్‌లో మొదటి పైకప్పు సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. గ్రిడ్-అనుసంధానిత ఈ 1 మెగావాట్ ప్రాజెక్టును రెస్కో (పునరుత్పాదక ఇంధన సేవ సంస్థ) నమూనా కింద ఏర్పాటు చేశారు. 25 సంవత్సరాల విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నారు. పైకప్పు సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి, రెస్కో నమూనా కింద, మొత్తం సౌర వ్యవస్థను రెస్కో డిజైన్ చేస్తుంది, నిర్మిస్తుంది, నిధులు సమకూరుస్తుంది, నిర్వహిస్తుంది. ఒప్పంద ప్రకారం నెలవారీ యూనిట్ల ఉత్పత్తికి ఐఐటీ జోధ్‌పూర్ డబ్బులు చెల్లిస్తుంది. డిస్కమ్ ఉత్పత్తి చేసిన యూనిట్‌లను విద్యాసంస్థ విద్యుత్ బిల్లులో కలుపుతారు.

ఐఐటీ ప్రాంగణంలోని 14 భవనాల పైకప్పులపై ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టు సంవత్సరానికి సుమారు 14.9 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది, ఐఐటీ జోధ్‌పూర్ విద్యుత్ అవసరాల్లో 15% తీరుస్తుంది. ఈ ప్రాజెక్టు వల్ల సంవత్సరానికి 1,060 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయి.

దేశంలో పెరుగుతున్న విద్యుత్ వాణిజ్యం అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఎన్‌టీపీసీ విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్‌ను 2002 సంవత్సరంలో ఎన్‌టీపీసీ ఏర్పాటు చేసింది. కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ తాజా నిర్దేశం ప్రకారం, ఎన్‌వీవీఎన్‌కు అత్యధిక కేటగిరీ 'ఎ' పవర్ ట్రేడింగ్ లైసెన్స్ ఉంది.

జిప్సమ్ విభాగంలో వర్తకం చేస్తున్న ఎన్‌వీవీఎన్, ఇప్పుడు పునరుత్పాదకత, ఈ-మొబిలిటీ, వ్యర్థాలను హరిత ఇంధనంగా మార్చడం, విద్యుత్ విలువ గొలుసులో పూర్తి స్థాయి వ్యాపార పరిష్కారాలను అందించడం వంటి విభాగాల్లోకి కూడా అడుగు పెట్టింది.

ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా జరగాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

-తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి

-18 ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలి

సంగారెడ్డి, జూన్ 16 (నేటి నిజం ప్రతినిధి): జిల్లాలో ఎలాంటి తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి డిఆర్ఓ, ఆర్డీవోలు నియోజకవర్గ తహసీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 01, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. బిఎల్వోలు ఓటరు జాబితాతో ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి నుండి ఫారం - 6 సేకరించి నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితా పునః పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని, చిరునామా మార్పు, తదితర దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంలో జాప్యం చేయరాదన్నారు. ఓకే ఇంటి నంబరుతో ఆరు మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్నట్లైతే ధ్రువీకరించుకోవాలన్నారు. ఫారం 7 ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం ఉంటేనే జాబితాలో పేర్లు తొలగించాలనీ, గతంలో తొలగించిన వారి పేర్లు మరో మరు క్షేత్రస్థాయిలో పరిశీలించి పొరపాటుగా తొలగించినట్లైతే తిరిగి ఫారం -6 ద్వారా నమోదు చేయాలన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుటలో ఆయా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సి పి ఓ మనోహర్, డి ఆర్ ఓ నగేష్, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చొరవతో రైతు చెంతకు కృష్ణా , గోదావరి జలాలు : గుత్తా సుఖేందర్ రెడ్డి

మిర్యాలగూడ, జూన్ 16: ముఖ్యమంత్రి కేసీఆర్ అవర భగీరథుడిలా కృష్ణా, గోదావరి జలాలను రైతు చెంతకు తీసుకువచ్చారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు . మున్సిపల్ శాఖకు చెందిన ఉత్తమ ఉద్యోగులను , పారిశుధ్య కార్మికులను సన్మానించి, ప్రసంశ పత్రాలను అందజేశారు.

ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యేది కాదని,ఇంతటి అభివృద్ధి జరిగేది కాదని అన్నారు. కేసీఆర్ పట్టుదల వల్లే కృష్ణా ,గోదావరి జలాలు మన ఇంటిలోకి , పొలాల్లోకి వస్తున్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వం కావాలని యావత్ దేశ ప్రజలు కోరుతున్నారన్నారు. మంత్రి కేటీఆర్) కృషితో తెలంగాణలోని అన్ని నగరాలు,పట్టణాలు గొప్పగా అభివృద్ధి చెందాయని ప్రశంసించారు.

పట్టణాలలో మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతి పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని దశల వారీగా చేపట్టిందన్నారు. ఇందుకోసం నూతన మున్సిపల్ చట్టాన్ని పటిష్టంగా రూపొందించి అమలుచేస్తుందన్నారు. మున్సిపాలిటీలకు ప్రతీ నెలా నిధులు విడుదల చేస్తున్నదని చెప్పారు. పచ్చదనం అభివృద్ధి కోసం మున్సిపాలిటీల బడ్జెట్ ప్రణాళికలలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించారని చెప్పారు. అన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ప్రభుత్వం వెజ్ - నాన్ వెజ్ సమీకృత మార్కెట్లను నిర్మిస్తున్నదని అన్నారు.

పేరుకుపోయిన లెగసీ వేస్ట్ ను బయో మైనింగ్ ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియ అమలవుతున్నదన్నారు.

ఈ మేరకు ఫిబ్రవరి 2020 నుంచి మార్చి 2021 వరకు ప్రభుత్వం ప్రతి నెలా మున్సిపాలిటీలకు రూ.70 కోట్లు, జీహెచ్ఎంసీకి రూ.78 కోట్లు పట్టణప్రగతి కార్యక్రమం కింద ప్రభుత్వం విడుదల చేస్తోందని వెల్లడించారు .

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి,మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, స్థానిక కౌన్సిలర్లు,మున్సిపల్ శాఖ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట ఆపద్భాందవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ : మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, జూన్ 16:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పాలిట ఆపద్భాందవుడు అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో రూ. 59,24,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 193 మంది లబ్ధిదారులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యమందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల పాలిట ఆపద్భాంధవుడు అని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజక వర్గ పరిధిలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గరాం, పెగడపల్లి, గొల్లపల్లి, ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంత్రి కొప్పుల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీలు బత్తిని అరుణ, సుధారాణి, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హటాత్తుగా గుండెపోటు.. బస్సు సీటులోనే కుప్పకూలిన ప్రయాణికుడు

నిజామాబాద్, జూన్ 16:ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయిన ఘటన ఇవ్వాల (శుక్రవారం) నిజమాబాద్ సిటీలో జరిగింది. జగిత్యాల జిల్లాకు చెందిన బొమ్మన కిరణ్ పని నిమిత్తం నిజామా బాద్ వచ్చాడు.

శుక్రవారం మధ్యాహ్నం స్వగ్రామానికి బయలుదేరేందుకు నగరంలో హన్మకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కాడు.

అనంతరం కంటేశ్వర్ బైపాస్ వద్దకు రాగానే కిరణ్ తాను కూర్చున్న సీటులోనే గుండెపోటు వచ్చి కుప్పకూలి పడిపోయాడు.

దీంతో ఆర్టీసి కండక్టర్ 100 కు సమాచారం అందిం చగా ఘటన స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు మృత దేహాన్ని పంచానామా నిమిత్తం మార్చురీకి తరలించారు.

ఆర్టీసీ కండక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కిరణ్ జేబులో ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా కోరుట్ల లోని నక్కల గుట్టకు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు రూరల్ టౌన్ ఎస్ఐ లింబాద్రి తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పుతామని అయన పేర్కొన్నారు.

రోడ్డును చెత్తమయంగా మార్చుతున్న వారిపై మంత్రి పువ్వాడ ఆగ్రహం

- ఖమ్మం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని సూచన

ఖమ్మం, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి): వేల కోట్ల రూపాయలతో ఒక పక్క ఖమ్మం నగరాన్ని అభివృద్ధి, సుందరరీకరణ చేస్తుంటే మీరు ఓ పక్క రోడ్లను చెత్త మయంగా మార్చడం ఏంటని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లను విస్తరించి ప్రజా రవాణాను మెరుగు చేస్తుంటే ఇలా రోడ్లపై చెత్త కుప్పలు పేర్చి మీ వ్యాపారం చేసుకుని వెళ్లిపోతే దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

ఖమ్మం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చామని ఆ సంస్కృతికి మనం కలిసి కట్టుగా కాపాడుకోవా ల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.మున్సిపల్ కార్మికులు ప్రతి రోజు రోడ్లను ఎంటి కష్టించి శుభ్రం చేస్తున్నారని, మీరు ఇలా చేయడం సరికాదన్నారు. ఇది మన ఊరు, మన ప్రాంతం పరిశుభ్రతపై మనకు బాధ్యత ఉండాలి అలానే ప్రజలు, చిరు వ్యాపారులు కూడా తమ వంతు సహకారం అందించాల్సింది పోయి ఇలా రోడ్డుపై ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని, మీకోసం ప్రత్యేకంగా వ్యాపార సముదాయాలు ఎర్పాటు చేయడం జరిగిందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

సమస్యలుంటే పరిష్కరిద్దాం.. ఆత్మహత్యలు వద్దన్న గవర్నర్

హైదరాబాద్, జూన్ 16: నిర్మల్ జిల్లా బాసర దివ్యక్షేత్రంలో ఉన్న ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న వరుస ఆత్మహత్యలపై గవర్నర్ తమిళిసై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంపై జోక్యం చేసుకోవాలని ఆమె ట్రిపుల్ ఐటీ ఉపకులపతి (వీసీ) వెదుళ్ల వెంకట రమణను కోరారు. ఆత్మహత్యల నివారణకు ట్రిపుల్ ఐటీ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై 48 గంటల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

ఆత్మహత్యల్లాంటి తీవ్ర చర్యలకు పాల్పడొద్దని, సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. కాగా, బాసర ట్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. రెండు, మూడు రోజుల్లోనే బాసర ట్రిపుల్ ఐటీక్యాంపస్‌లో ఇద్దరు విద్యార్థినులు చనిపోవడం చర్చనీయాంశంగా మారింది. విపక్షాలు కూడా యూనివర్శిటీ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

రాజన్న సిరిసిల్ల, జూన్ 16:(నేటి నిజం ప్రతినిధి): రుద్రవరం గ్రామం లో గత వారం రోజుల క్రితం మృతి చెందిన వాసాల ప్రమీల కుటుంబాన్ని బీఆరెస్ పార్టి గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డ్ సబ్యులు తునికి కనుకరాజు, తునికి నరేష్ విద్యా కమిటీ చేర్మెన్, అగ్రహారం టెంపుల్ డైరెక్టర్ పార్వతి భూమేశ్, పాక్స్ డైరెక్టర్ కట్ట ఎల్లయ్య, గుండెల్లి శ్రీనివాస్, సెస్ గ్రామ ప్రతినిధి ద్యావనపెల్లి రవిందర్, మదూరి రాజు, వంకల నరేశ్, ఊరడి రవిందర్, ఎల్లా రాంరెడ్డి ,ఊరడి రాజిరెడ్డి, పార్వతి అంజయ్య, తాడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం రూ.4.3 కోట్లు

అమరావతి, జూన్ 16:శ్రీశైలం మల్లన్న ఆలయ ఆదాయ హుండీలను శుక్రవారం లెక్కింపు చేపట్టారు. ఆలయ ఈవో లవన్న నేతృత్వంలో కానుకల లెక్కింపు చేపట్టగా మొత్తం 4,03,29,226 ఆదాయం లభించినట్లు ఈఓ తెలిపారు.నగదుతో పాటు 521. 700 మిల్లీ గ్రాముల బంగారు, 6 కిలోల 130 గ్రాముల వెండి, 3740 యూఎస్ఏ డాలర్లు, కువైట్, మలేషియా, సింగపూర్ దేశాల కరెన్సీ వచ్చినట్లు తెలిపారు. మొత్తం 27 రోజులకు ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో వెల్లడించారు.

స్థబ్ధతగా ఉన్న టీడీపీని మేల్కొల్పాలంటే మహిళలు ప్రధాన పాత్ర:కాసాని

-చట్టాలపట్ల అవగాహన పెంచుకొని బాధ్యతగా ముందుకు వెళ్లాలి:రావుల

-స్థానిక సంస్థలు, విద్యాఅవకాశాలలో మహిళలకు రిజర్వేషన్ తిడిపి ఘనతే: జ్యోత్న

-ఘనంగా తెలుగు మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ శుక్రవారం,జూన్ 16(ఎక్స్ ప్రెస్ న్యూ స్); శుక్రవారం ఎన్టీఆర్ భవన్ లో తెలుగు మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుమహిళా రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. ముందు ఇంటిలోని పనులు పూర్తి చేసుకుని తర్వాత పార్టీ కోసం పని చేయాలని ఈ సందర్భంగా మహిళలకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఎందుకంటే ఇల్లు సరిద్దితే సమాజాన్ని సరిదిద్దినట్లే. ప్రతి ఇంటికి లక్ష్మి మహిళల మనసులలో, మహిళా శక్తి లోనే ఉంది. మహిళల శక్తి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. మహిళ లేనిదే ప్రపంచం లేదు. తల్లి, చెల్లి, బిడ్డ, భార్య ఎటు చూసినా మహిళలే. ఎన్టీఆర్కు మహిళల పట్ల ఉన్న గౌరవానికి సంకేతంగా జెండాలో పసుపును తీసుకొచ్చారు. స్తబ్ధతగా ఉన్న టీడీపీని మేల్కొల్పాలంటే మహిళలు ప్రధాన పాత్ర పహించాల్సి ఉంటుందనే ఉద్దేశంతో టీడీపీ చేపట్టిన ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో మహిళలు కీలక పాత్ర పోషించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. తెలుగుమహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా పార్టీ కార్యాలయంలో మహిళల కోలాహలం జరుగుతున్నదని బయట మాట్లాడుతుండటం శుభసూచకమని అన్నారు. ఇంకా చాలా మందిని మహిళలను తెలుగుమహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గంలో వేయవలసి ఉందని, రాష్ట్ర పార్టీ కమిటీలో కూడా మహిళలకు ఇంకా అవకాశాలు కల్పించాల్సి ఉందని అన్నారు. తెలుగు మహిళలు ఇచ్చే సలహాలు, సూచనలను రాష్ట్ర పార్టీ పరిగణలోకి తీసుకుంటుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీని విజయపథంలో నడపడానికి మహిళల పాత్ర ఎంతో కీలమని అన్నారు. తెలుగు మహిళా విభాగం చేపట్టే కార్యక్రమాలలో మీ తమ్ముడిలా, మీ అన్నలా, మీకు అండగా ఉంటామని అన్నారు.

పొలిట్బ్యూరో సభ్యులు, రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగు మహిళా విభాగం సమస్యలను అధ్యయనం చేయాలని, చట్టాలపట్ల అవగాహన పెంచుకోవాలని, బాధ్యతగా ముందుకు వెళ్లాలని అన్నారు. బాసర త్రిబుల్ ఐటీలో ఇటీవల జరిగిన రెండు సంఘటనలు అవి స్టూడెంట్స్ సమస్యలతోపాటు మహిళలకు భద్రత కరువైందని తెలుపుతున్నదని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు విశ్వవిద్యాలయాన్ని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. చంద్రబాబు ఆర్టీసీలో మొదటిసారిగా మహిళలకు కండక్టర్లుగా, డ్రైవర్లుగా అవకాశాలను కల్పించారని అన్నారు. తెలుగు మహిళా శక్తిని బయటి ప్రపంచానికి చాటాలని అన్నారు.

జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, టి.జ్యోత్న మాట్లాడుతూ... తెలుగు మహిళ అంటే ఏమిటో అందరి చెవులలో మారుమ్రోగేలా సమస్యలపై పని చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో, విద్యాఅవకాశాలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన పార్టీ టీడీపీ అని అన్నారు. పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని అన్నారు. ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారు. తెలంగాణలో కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్యమంత్రి కావడం కొరకు పనిచేద్దామని అన్నారు. తెలుగు మహిళ విభాగానికి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే, కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ.. నేను ఉన్నానని ముందుకు వచ్చి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ జెండాను రెపరెపలాడిస్తున్నారని అన్నారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో మహిళలు కీలక పాత్ర పోషించే విధంగా కాసాని జ్ఞానేశ్వర్ గారు కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, రాష్ట్రంలో కాసాని గారిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని అన్నారు.

రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డి పద్మావతి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి మహిళలు పట్టుకొమ్మలు అని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున తెలుగు మహిళలు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ చేసిన కార్యక్రమాలను వివరించి ఓట్లు అడగాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అందరం కలిసి పనిచేద్దామని అన్నారు.

రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సూర్యదేవర లత మాట్లాడుతూ... చంద్రబాబు గారు ఉన్నప్పుడు పార్టీ ఆఫీసులో ఇంత మంది మహిళలను చూసేవాళ్లమని ఆ తరువాత ఇప్పుడే చూస్తున్నామని అన్నారు.

రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లీలాపద్మ మాట్లాడుతూ... తెలుగు మహిళ గురించి ఇక ముందు దేశమంతా తెలిసేలా పనిచేద్దామని, మన శక్తి సామర్థ్యాలను నిరూపించుకుందామన్నారు.

తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న మాలాంటి వారు ఇలాంటి అవకాశాల కోసం ఎదురుచూస్తూ పనిచేస్తుంటామని అన్నారు. పార్టీ నుంచి మేము ఏమీ ఆశించడం లేదని.. కష్టపడి పని చేసి మహిళలకు న్యాయం జరిగేవిధంగా పోరాటం చేస్తామని అన్నారు. మహిళలను ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మహిళల హత్యలు పెరుగుతున్నాయి. మహిళలపై లైంగిక వేధింపులూ ఎక్కువవుతున్నాయి. ఇటువంటి సమస్యలపై తెలుగు మహిళా విభాగం పోరాటం చేసి టీడీపీకి గౌరవం పెరిగేలా పని చేస్తామని అన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల కొరకు పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్ర పార్టీ తెలుగు మహిళ విభాగం చేసే పోరాటాలకు అండగా నిలబడాలని కోరారు. మహిళల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు జక్కిలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, మీడియా వ్యవహారాల కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు సాయితులసి, సంధ్యపోగు రాజశేఖర్, పార్లమెంట్ పార్టీ అబ్జర్వర్లు పి. సాయిబాబా, అశోక్ కుమార్ గౌడ్, గుళ్లపల్లి ఆనంద్, రాంచందర్రావు పాల్గొన్నారు.

టీటీడీపీ సాంస్కృతిక విభాగం పదవీ ప్రమాణం.

ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. పార్టీ సాంస్కృ?కతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఇప్పలవల్లి చంద్రహాసన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

రూ.155 కోట్లతో రాజన్న క్షేత్రం గణనీయమైన అభివృద్ధి సాధించింది

-మరో రూ.100 కోట్లతో మంత్రి కేటీఆర్‌తో పనులు ప్రారంభం

-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, జూన్ 16:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవంను వేములవాడ మున్సిపల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పటిష్టమైన పట్టణ అభివృద్ధికి రాజన్న క్షేత్రం పునాదులు వేసిందని అన్నారు. గతంలో ఒక చిన్న గ్రామంగా ఉండే వేములవాడ ఇప్పుడు 54వేల మంది నివసించే పట్టణంగా అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత వేములవాడ పట్టణాన్ని 155 కోట్లతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. 1072 మంది లబ్ధిదారులకు10 కోట్ల 72 లక్షల చెక్కులు కల్యాణ లక్ష్మి ద్వారా అందజేశామని, 9135 మందికి ప్రతి నెల ఒక కోటి 96 లక్షలు పెన్షన్ ఇస్తున్నామని అన్నారు. వేములవాడ పట్టణంలో 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు త్వరలో మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని అన్నారు. 8 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్, నెలలు నిండక ముందే జన్మించిన చిన్నపిల్లలను వారికి వైద్యం అందించడానికి సంరక్షణ వార్డును ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.

గుడి చెరువు, మిషన్ భగీరథ ద్వారా పట్టణవాసులకు మంచినీటి కటకట తొలగించామని తెలిపారు. 120 కోట్ల రూపాయలతో వేములవాడ చుట్టూ రింగురోడ్డు నిర్మించుకున్నామని, 20 కోట్లతో పట్టణంలోని రోడ్లను వేసుకున్నామని అన్నారు. 2గుంటల్లో ఉన్న బద్ది పోచమ్మ ఆలయన్ని ఏకరం స్థల సేకరణ చేసి లక్షలాది మహిళామణులకు 28కోట్లతో బంగారు బోనాల మండపం నిర్మించబోతున్నామని అన్నారు. ఉత్తరాన గుడి చెరువు, దక్షిణాన మూల వాగు, ఉత్తరాన ఉన్న గుడి చెరువును నిండుకుండలాగా చేసుకున్నామని అన్నారు.

ఇక మూల వాగును 100 రోజుల్లో జీవనదిగా మార్చేందుకు అన్ని ప్రణాళికలు పూర్తి అయ్యాయని, 12 కోట్లతో చెక్ డ్యాంల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. జూలై మాసంలో గృహలక్ష్మి పథకం ద్వారా ఖాళీ స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. వేములవాడ పట్టణంలో 1200 కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇవ్వబోతున్నామని అన్నారు. బీసీ బందు ద్వారా లక్ష రూపాయలు ప్రోత్సాహం అందిస్తామని, అందరూ దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. వేములవాడ పట్టణంలో మొదటి విడతలో 15 దళిత బంధు ఇచ్చామని, వచ్చే కాలంలో 1100 యూనిట్లు రాబోతున్నాయని అన్నారు.

వచ్చే కొత్త దాన్లో 125 యూనిట్లు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఇందులో 50 శాతం మహిళలకు ఇస్తామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సహకారంతో శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ కృషితో వేములవాడ పట్టణ ప్రజలకు, భక్తులకు మౌలిక వసతులు, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. స్వచ్ఛ సర్వే అవార్డు రావడం ఎంతో సంతోషంగా వున్నదని, పట్టణ ప్రగతికి రు. 12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. ఇక ముందు కూడా పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, బింగి మహేష్,ఇప్పపూల అజయ్, జయ, కుమ్మరి శిరీష, గూడూరి సులోచన, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, నాయకులు పొలాస నరేందర్, నీలం శేఖర్, జడల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తరచు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలు సీజ్

-ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచారి

రాజన్న సిరిసిల్ల, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో తరచు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న 10 ఇసుక వాహనాలను గుర్తించి, 6 వాహనాలను జప్తు చేయడం జరిగిందని ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచారి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో తరచు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలనుజప్తు కోసం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ సిరిసిల్లకి అప్పజెప్పగా, అట్టి వాహనాలను కోర్ట్ లో హాజరు పర్చగా, కోర్ట్ 06 వాహనాలు జప్తు చేయడం జరిగిందని అన్నారు. మిగితా 4 వాహనాలను కూడా కోర్ట్ త్వరలో జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలను గుర్తించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరుగుతుందని, అక్రమ ఇసుక రవాణాలో రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు వాహనాలు పట్టుపడితే అట్టి వాహనాల జప్తు కోసం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ సిరిసిల్లకి అప్ప జెప్పడం జరిగుతుందన్నారు. అడిష నల్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ వారు అట్టి వాహనాలను కోర్టులో హాజరు పర్చగా, అట్టి వాహనాలను కోర్ట్ జప్తు చేసి అట్టి వాహనాల మీద కోర్ట్ కఠిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఇప్పటి వరకు తరచు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న 06 ఇసుక వాహనాలను కోర్ట్ జప్తు చేవడం జరిగిందన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటు న్నామని, ఇసుక రవాణానాకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబం ధం ఉన్న వ్యక్తులపై చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధి త పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా వాహనాలను సీజ్ చేయడం జరుగుతున్నారు.

ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

-డాక్టర్ గోలి మోహన్

-పెద్దమ్మ, దుర్గమ్మ తల్లి బోనాలకు హాజరైన గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, జూన్ 16:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శుక్రవారం ముదిరాజ్ కులస్తులు నిర్వహించిన పెద్దమ్మ, దుర్గమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో డాక్టర్ గోలి మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు డాక్టర్ గోలి మోహన్ ని ఘన స్వాగతంతో ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం గోలి మోహన్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వపించారు. అనంతరం సందర్భంగా డాక్టర్ గోలి మోహన్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను చల్లగా చూడాలని పెద్దమ్మ తల్లి, దుర్గమ్మ తల్లిని కోరుకున్నారు. ముదిరాజ్ కులస్తులు వృత్తిని నమ్ముకొని బతుకుతున్నారని, ప్రకృతి వైపరీత్యాలతో వారికి ఎంతో నష్టం జరుగుతుందని, అలాంటి నష్టాన్ని ఎవరు తీర్చలేరన్నారని అమ్మవారి ఆశీస్సులతో సుఖనంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.పిల్లలు చదువు, ఉద్యోగం, ఉపాధికి సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అనారు. ముదిరాజ్ కులస్తులలో ఎవరైనా ఆర్థికంగా లేనివారికి చదువుకు సహకరిస్తానని అన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కులస్తులందరి ఆశీర్వాదం తనపై ఉండాలని వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యునిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ గోలి మోహన్ ని శాలువాతో సత్కరించారు.

రాష్ట్రంలో వైసీపీ నేతలు పంచ భూతాలను మింగేశారు

-ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది..ఇక తరిమికొట్టడమే మిగిలింది

-భయపెట్టి ఎక్కువ కాలం రాజ్యం ఏలలేరు.. టీడీపీ అధినేత చంద్రబాబు

చిత్తూరు జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో వైసీపీ నేతలు పంచ భూతాలను మింగేశారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కుప్పంలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో టీడీపీ అధినేత మాట్లాడుతూ... ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైందని...ఇక తరిమికొట్టడమే మిగిలిందన్నారు. భయపెట్టి ఎక్కువ కాలం రాజ్యం ఏలలేరని.. ఉత్తరకొరియా నియంత కిమ్ సోదరుడే జగన్ అని అన్నారు. పులివెందులలో భయపెట్టి గెలుస్తున్నారని.. కుప్పంలో ప్రజల అభిమానంతో గెలుస్తున్నామని తెలిపారు.

హుదూర్ తుఫాన్‌కు భయపడని విశాఖ....వైసీపీ అక్రమార్కులకు పణికిపోతోందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తన లక్ష్యమన్నారు. ఆదరించిన ప్రజలపై అదే తన బాధ్యత అని చెప్పుకొచ్చారు. ప్రజల ఇళ్లపైనా ఈ రాక్షసులు పడతారని తాను ముందుగా చెపితే నమ్మలేదని.. ఇప్పుడు రాష్ట్రంలో అదే జరుగుతుందికదా అని అన్నారు. విశాఖలో జరిగిన వైసీపీ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ వైజాగ్‌లో నేటి పరిస్థితులకు ఒక ఉదాహరణ అని అన్నారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టాల్సిన బాధ్యత సీనియర్ నేతగా తనకు ఉందని తెలిపారు.

4 దశాబ్దాలుగా తనను ప్రజలు ఆదరిస్తున్నారని.. రాష్ట్రాన్ని గాడిన పెట్టి వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అందరిలా భయపడి తాను రాష్ట్రాన్ని వదిలేస్తే.. రాష్ట్రం పూర్తిగా నాశనం అవుతుందన్నారు. అలాంటి పరిస్థితి వస్తే ఎక్కువ బాధపడేది తానే నని చంద్ర బాబు అన్నారు.

ఆహ్వానం

శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య

మరియు

ప్రపంచ రికార్డులలో స్థానం పొందిన ఆడిటోరియం

శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో

శ్రీ కళాసుబ్బారావు కళావేదిక, దిక్కుడపల్లి, హైదరాబాద్

తేది: 19-06-2023 సోమవారం, సమయం సా॥ 6.00 గం॥లకు

" శ్రీమతి ఏకా పద్మ స్మారక పురస్కార ప్రదానోత్సవ సభ "

ముఖ్య అతిథి	:	డా॥ ఎస్. వేణుగోపాలాచారి Chairman, TSIDC, Ex. M.P. Ex. Central Minister
అధ్యక్షులు	:	శ్రీ కె.వి.ఎస్. రావు ప్రముఖ పారిశ్రామిక వేత్త
విశిష్ట అతిథి	:	శ్రీ కళా జనార్దన మూర్తి అధ్యక్షులు - శ్రీ త్యాగరాయ గాన సభ
గౌరవ అతిథి	:	శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం.
ఆత్మీయ అతిథి	:	శ్రీమతి పొత్తూరి జయలక్ష్మి, మేనేజర్, సాహితి కిరణం
పురస్కార గ్రహీతలు	:	డా॥ బేతపూడి శివరామ్ Dy. General Manager, Retd. Ministry of MSME Govt. of India
	:	శ్రీ చింతలపాటి సురేష్, ప్రముఖ సంగీత గాయకులు
పురస్కార ప్రదాత	:	శ్రీ ఏకా నాగరాజ రామ మోహన రావు ప్రొప్రైటర్, పద్మ ఆప్టికల్స్
సందేశ సమర్పణ	:	శ్రీమతి ఏకా వెంకట ధర్మ సంవర్ధని.

కార్యక్రమమునకు ముందు : శ్రీ బాల సచ్చిదానంద చిన్నారులు

చి. సౌమ్య, చి. లహరి, చి. శ్రీముఖి, చి. శ్రీ లలిత, చి. తాన్య గార్లచే నృత్య ప్రదర్శన కలదు.

లంకా వెంకట సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు, శ్రీమతి భాను, కార్యదర్శి

శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య

ప్లాట్ నెం. 308, శ్రీ మణికంఠ అపార్ట్‌మెంట్స్, కల్యాణ్ నగర్, ఈస్టు ఆనంద్ బాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500 047. సెల్ : 94404 48650

విలీనం అనే మాట ఎప్పుడు అనలేదు

- స్పష్టం చేసిన టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్

హైదరాబాద్ జూన్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ పార్టీలో టీజేఎస్ (తెలంగాణ జన సమితి) విలీనం చేస్తున్నట్లు కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై స్పందించిన టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ మీడియా తో మాట్లాడుతూ విలీనం అనే మాట ఎప్పుడు అనలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న నిరంకుశ పాలనను అంతమొందించి ఒక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని.. అలాంటి ఐక్యతను సాధించే లక్ష్యంతో తప్పకుండా పనిచేస్తామని అన్నారు. ఏ పార్టీలో కలవకుండానే అందరినీ కలుపుకుని ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తామని చెప్పారు.

తనను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ కలిసారనే వార్తల్లో వాస్తవం లేదని.. అసలు చర్చలే జరగలేదని కోదండరామ్ స్పష్టం చేశారు.

అన్ని రాజకీయ పార్టీలు కలవాల్సిన అవసరం ఉందని, ఇక్కడ కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాదని, ఒక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడంలేదని, నిరంకుశత్వం కొనసాగుతోందని.. దాన్ని అంతమొందిచడానికి అన్ని పార్టీలు కలిసి రావాల్సిన అవసరం ఉందని, రాబోయే ఎన్నికలపై రాష్ట్ర కమిటీ మీటింగ్‌లో చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలంగాణలో ప్రజాస్వామిక పాలన రావాలని, దాని కోసం మహాకూటమిగా ఏర్పాడాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని ప్రొఫెసర్ కోదండరామ్ పేర్కొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.